IYYALATELANGANA

# ఇయ్యాల తెలంగాణ

మన భాష – మన యాస

iyyalatelangana.com facebook.com/iyyalatelangana twitter.com/iyyalatelangana printerest./iyyalatelangana

హైదరాబాద్ గురువారం, 16-04-2026 సంపుటి :10 సంచిక :277 పేజీలు 8 వెల. రూ॥ 4 /-

## కర్ణాటక ప్రజలతో ప్రమాణం చేయించిన ప్రధాని మోదీ.. దేనికంటే..!



న్యూ ఢిల్లీ, ప్రధాని నరేంద్ర మోదీ కర్ణాటక ప్రజలతో ప్రమాణం చేయించారు. దేశం అభివృద్ధి చెందాలంటే తాను చెప్పే తొమ్మిది పనులు చేయాలని, ఆ తొమ్మిది పనులు చేస్తామని ప్రమాణం చేయాలని ఆయన కోరారు. ఆ మేరకు ప్రజల చేత ప్రమాణం చేయించారు. ఇవాళ కర్ణాటకలోని ఆదిచుంచనగిరి మహా సంస్థాన మఠం ను ప్రధాని సందర్శించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రధాని ప్రసంగిస్తూ ప్రజల నుంచి 9 పనులపై హామీ తీసుకున్నారు.'మీ నుంచి నాకు తొమ్మిది హామీలు కావాలి. వికసిత్ కర్ణాటక కోసం మీరంతా నాకు ఆ 9 హామీలు నెరవేరుస్తామని ప్రమాణం చేయండి. ఈ ప్రమాణాలను శ్రద్ధగా, నిజాయతీగా పాటిస్తే కర్ణాటకతోపాటు దేశ అభివృద్ధి కూడా వేగంగా జరుగుతుంది' అని ప్రధాని మోదీ చెప్పారు. ఆ తర్వాత ఆ 9 పనుల గురించి ప్రజలకు తెలియజేశారు. నీళ్లను వృథా చేయకుండా పొదుపుగా వాడతామని, పబ్లిక్ ప్రదేశాల్లో పరిశుభ్రతను పాటిస్తామని, అమ్మ పేరుతో మొక్కలు నాటుతామని ప్రజల నుంచి ప్రధాని హామీ తీసుకున్నారు.అదేవిధంగా 'వోకల్ ఫర్ లోకల్' స్వదేశీయతను చాటి చెబుతామని, జాతీయ పర్యావరణ రంగాన్ని అభివృద్ధి చేస్తామని, రసాయనాలు లేకుండా పంట సాగు చేస్తామని, ఆహారంలో మిల్లెట్స్‌ను భాగం చేసుకుంటామని, నూనె పదార్థాలను పూర్తిగా తగ్గిస్తామని, ఫిట్‌గా, బరువుని అదుపులో ఉంచుకుంటూ ప్రకృతికి సేవ చేస్తామని ప్రధాని హామీలు పొందారు. ఇలా మొత్తం 9 పనులకు సంబంధించిన హామీలను ప్రధాని తీసుకున్నారు. ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా కొన్ని కోట్ల మంది ప్రజలకు ఉచితంగా వైద్య సౌకర్యం అందిస్తున్నామని చెప్పారు. ఈ పథకం కింద 70 ఏళ్లు పైబడిన వృద్ధులకు కూడా వైద్యం పొందే అవకాశం కల్పిస్తున్నామని గుర్తుచేశారు.

# నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

### మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై చర్చ
### ప్రభుత్వ తీరుపై విపక్షాల అసహనం
### వాడీవేడీగా సాగనున్న సమావేశాలు



న్యూఢిల్లీ,ఏప్రిల్15: పార్లమెంట్ మరో చారిత్రక నిర్ణయానికి వేదిక కాబోతున్నది. మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లు ఆమోదం కోసం ఉభయ సభలు గురువారం నుంచి మూడ్రోజులు సమావేశం కాబోతున్నాయి. మహిళా బిల్లును ఇప్పటికే ఆమోదంచారు. 2026 జనాభా లెక్కల మేరకు సీట్లు కేటాయిస్తామని ప్రకటించారు. అయితే ఇప్పుడు 2011 జనాభా లెక్కల మేరకే దీనిని మోదించే అవకాశం కనిపిస్తోంది. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభలు వాడీవేడిగా సాగే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న బిల్లు స్వరూపాన్ని విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. అందువల్ల నేటి నుంచి సాగే సమావేశాలపై ఉత్కంఠత కొరసాగుతోంది. ఉభయ సభల్లోనూ బిల్లుల ఆవశ్యకతపై ప్రధాని మోడీ మాట్లాడుతారు. ఇప్పటికే కాంగ్రెస్ తన వ్యూహం ఖరారు చేసుకుంది. తృణమూల్ సహా అనేక పార్టీలు అధికార బిజెపి తీరును తప్పుపడుతున్నాయి. ఇకపోతే దేశంలో అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన కోసం ఇప్పటివరకూ నాలుగు డీలిమిటేషన్ కమిషన్లు పని చేశాయి. ఇప్పుడు ఐదోది ఏర్పాటవుతోంది. ఇందులో రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే వారి సంఖ్యను 815గా, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 35గా పేర్కొంది. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 81ని సవరించాలని నిర్ణయించింది. దీని ప్రకారం దేశంలో లోక్‌సభ స్థానాలు 54.54శాతం మేర పెరిగే అవకాశముంది. ఇప్పటి వరకూ ఆర్టికల్ 81(1) కింద రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే గరిష్ఠ లోక్‌సభ సభ్యుల సంఖ్య 530, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఎన్నికయ్యే వారి గరిష్ఠ సంఖ్య 20గా ఉన్నాయి. అయితే ప్రస్తుతం 543 లోక్‌సభ స్థానాలకే ఎన్నికలు జరుగుతున్నాయి. మహిళా రిజర్వేషన్లను 2029 నుంచి అమలు చేయడానికి వీలుగా 131వ రాజ్యాంగ సవరణ బిల్లు-2026ను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తోంది. ఇందులో 2026 జనాభా లెక్కలకు ముందే నియోజకవర్గాలను పునర్విభజి ంచడానికి వీలు కల్పిస్తూ ఆర్టికల్ 55, 81, 82, 170, 330, 332, 334ఏలకు సవరణలు ప్రతిపాది ంచింది. రాజ్యాంగంలో గరిష్ఠంగా 550 లోక్‌సభ స్థానాలను పేర్కొన్నా ప్రస్తుతం 543 మాత్రమే ఉన్నాయి. అంటే.. గరిష్ఠ సంఖ్యలో 98.72 నియోజకవర్గాలే ఉన్నట్లు లెక్క. ఆ నిష్పత్తి ప్రకారం చూస్తే కేంద్ర ప్రభుత్వం కొత్త స్థానాల సంఖ్యను 840దాకా ఖరారుచేసే సూచనలున్నాయి. అయితే ఇదివరకు వివిధ పార్టీల నాయ కులతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చర్చలు జరిపినప్పుడు.. మొత్తం స్థానాలను గంపగుత్తగా 50శాతం పెంచుతామని చెప్పారు. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడున్న 543 స్థానాలు 816కి చేరే అవకాశం ఉంటుంది. ఆర్టికల్ 81(3)లో 2026 తర్వాత ప్రచురించే తొలి జనాభా లెక్కల ఆధారంగానే లోక్‌సభ నియోజ కవర్గాలను పునర్విభజి ంచాలని ఉంది. ఇప్పుడు దాన్ని సవరించి.. గతంలోని జనాభా లెక్కల ఆధారంగా నియో జకవర్గాలను పునర్విభజించడానికి తాజా బిల్లును కేంద్రం ప్రతిపాదించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 82 అసెంబ్లీ స్థానాల పునర్విభజన, ఆర్టికల్ 170 అసెంబ్లీ స్థానాల గరిష్ఠ సంఖ్య గురించి చెబుతున్నాయి. ఇప్పటివరకూ ఉన్న నిబంధనల ప్రకారం ఆర్టికల్ 82 కింద అసెంబ్లీ స్థానాలను పునర్విభజించాలంటే 2026 తర్వాత ప్రచురించే తొలి జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవాలి.

## ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 15: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు బయలుదేరి వెళ్లనున్నారు. బుధవారం సాయంత్రం ఆయన ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. డీలిమిటేషన్‌పై హైబ్రిడ్ మోడల్‌కు మద్దతు కూడగట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాల వాదనకు జాతీయ స్థాయిలో బలం కూడగట్టేందుకు ఆయన చర్యలు చేపట్టారు. అలాగే ప్రోరేటాకు వ్యతిరేకంగా దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులను సీఎం రేవంత్ సమన్వయం చేస్తున్న విషయం విదితమే. ఈ అంశంపై ఇప్పటికే ముఖ్యమంత్రులందరికి ఆయన లేఖలు రాశారు.హైబ్రిడ్ మోడల్ కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారు.



అందుకోసం ప్రధాని మోదీకి సీఎం రేవంత్ లేఖ రాసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటనపై ఆసక్తి నెలకొంది. మరో వైపు రాజ్యసభ సభ్యుడిగా వేం నరేందర్ రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు.సీఎం రేవంత్ రెడ్డితో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సమావేశం కానున్నారు. బుధవారం ఉదయం 11.00 గంటలకు జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ నివాసంలో ఈ భేటీ జరగనుంది.

## తెలంగాణలో కొత్త నియోజకవర్గాలు ఇవే, రిజర్వేషన్లు ఫిక్స్ - కలిసొచ్చేదెవరికి..!!



తెలంగాణ రాజకీయ ముఖచిత్రం మారిపోనుంది. కేంద్రం మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటుగా డీ లిమిటేషన్ అమలుకు సిద్ధమైంది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఈ బిల్లుల ఆమోదం దిశగా కసరత్తు చేస్తోంది. తెలంగాణ సీఎం రేవంత్ నియోజకవర్గాల పెంపును వ్యతిరేకిస్తున్నారు. కాగా, కేంద్రం ఇప్పటికే 2011 జనాభా లెక్కల ప్రకారం పునర్విభజనకు సిద్ధమైంది. దీంతో.. కొత్తగా వచ్చే ఎంపీ స్థానాలు.. రిజర్వేషన్ల పైన దాదాపు స్పష్టత వచ్చింది. నుంచే మహిళా రిజర్వేషన్లతో పాటుగా నియోజకవర్గాల పునర్విభజన అమలు చేసే విధంగా కేంద్రం కసరత్తు చేస్తోంది. 2029 లోనే ఈ కొత్త నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగేలా ప్లాన్ చేస్తున్నారు. కాగా.. మహిళా బిల్లుకు మద్దతు ఇస్తున్న సీఎం రేవంత్.. కాంగ్రెస్ పార్టీ డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తోంది. కేంద్రం ప్రతిపాదించిన డీలిమేటషన్ తో తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 17 లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య 26కి చేరనుంది. కాగా.. 2011 జనాభా లెక్కల మేరకు నియోజకవర్గాల పెంపు జరగనుండటంతో.. కొత్త నియోజకవర్గాల పైన స్పష్టత వచ్చింది. ఈ లెక్క ప్రకారం రంగారెడ్డి ఉమ్మడి జిల్లా 52,96,741 జనాభాతో రాష్ట్రంలో మొదటిస్థానంలో.. ప్రస్తుతం మల్కాజిగిరి, చేవెళ్ల, భువనగిరి, సికింద్రాబాద్? లోక్?సభ నియోజకవర్గాలు పరిధిలో విస్తరించి ఉంది. వీటి పరిధులన్నీ పూర్తిగా మారిపోనున్నాయి. అదే విధంగా రాష్ట్రంలో హైదరాబాద్?, మల్కాజ్ గిరి, సికింద్రాబాద్?, భువనగిరి నియోజకవర్గాల పరిధిలో జనాభా అధికంగా ఉన్నారు. కాగా, దీనిని దృష్టిలో ఉంచుకుని వీటిని విభజించి కొత్తగా నాలుగు లోక్ సభ స్థానాలుగా పెంచే అవకాశం కనిపిస్తోంది. మల్కాజ్ గిరి దేశంలోనే అధికంగా ఓటర్లు ఉన్న నియోజకవర్గం కావటంతో ఇది రెండు స్థానాలుగా మారనుంది.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సేవలు లైఫ్ స్టైల్ గైడ్ ఆర్థిక సలహాలు అంతర్జాతీయ వార్తలు రాష్ట్ర వార్తలు షేర్ మార్కెట్ ట్రేడింగ్ డీలిమిటేషన్ తో మారనున్న రాజకీయ ముఖచిత్రం ఇక, ఉమ్మడి నిజామాబాద్?,

## డీలిమిటేషన్‌పై సీఎం రేవంత్ అసత్య ప్రచారం: రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు

వరంగల్, ఏప్రిల్ 15: నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కావాలనే అసత్య ప్రచారానికి తెరలేపారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు విమర్శి ంచారు. వరంగల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం వ్యాఖ్యలపై ఘాటుగా స్పందిం చారు.నియోజకవర్గాల పునర్వి భజన అనేది రాజ్యా ంగబద్ధమైన ప్రక్రియ అని రాంచందర్‌రావు స్పష్టం చేశారు. 'సీట్ల పెంపు అనేది 2011 జనాభా లెక్కల ఆధా రంగానే జరుగుతుంది. ఇందులో ఎలాంటి అనుమానా లకు తావులేదు. కానీ ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల్లో గందరగోళం సృష్టించేలా మాట్లాడుతూ రాజకీయం చేస్తున్నారు' అని ఆయన మండిప డ్డారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన 'హైబ్రిడ్ సిస్టమ్' అనే విధానం ప్రపంచంలోనే ఎక్కడా లేదని రాంచందర్‌రావు ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్‌కు సంబంధించి రేవంత్ రెడ్డి చెబుతున్న ప్రతిపాదనలు అసంబద్ధంగా ఉన్నాయని, అవేవీ చట్టబద్ధమైనవి కావని ఆయన కొట్టిపారేశారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఎ.ఔ.ఆ.ఎ.ం కూటమి, కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నాయని ధ్వజమెత్తారు.'నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు

# మహిళా బిల్లుకు ఓకే

### డీలిమిటేషన్ బిల్లుకు నో
### వ్యతిరేకంగా ఓటేస్తామన్న ఖర్గే



న్యూఢిల్లీ,ఏప్రిల్15(: పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్ల బిల్లు, డీలిమిటేషన్ బిల్లుపై కాంగ్రెస్ సంచలన నిర్ణయం తీసుకుంది. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు తెలిపిన కాంగ్రెస్.. డీలిమిటేషన్ బిల్లును మాత్రం వ్యతిరేకిస్తామని ప్రకటించింది. కాగా, దేశవ్యాప్తంగా నియోజక వర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులకు రంగం సిద్ధమైంది. ఈ రెండు బిల్లులను ఏప్రిల్ 16 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు కేంద్రం రెడీ అయింది. ఈ క్రమంలో పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలు, బిల్లులకు మద్దతు ఇవ్వాలా వద్దా అనే అంశంపై చర్చించేందుకు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి బుధవారంఢిల్లీలోని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే నివాసంలో భేటీ అయ్యింది. దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో కూటమి నేతలు వివిధ అంశాలపై చర్చించారు. ఈ భేటీ అనంతరం ఖర్గే మీడియాతో మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ మద్దతు ఇస్తుందని తెలిపారు. మహిళా రిజర్వేషన్లపై అనాడైనా ఇనాడైనా కాంగ్రెస్‌ది ఒకటే స్టాండ్ అని పేర్కొన్నారు. డీలిమిటేషన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం చేస్తోన్న ట్రిక్కులకు వ్యతిరేకమని.. మహిళా రిజర్వేషన్లు అంటూ దొంగ దారిలో డీలిమిటేషన్ అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. డీలిమిటేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని.. పార్లమెంట్‌లో ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేస్తామని కాంగ్రెస్ పార్టీ వైఖరిని తెలియజేశారు. డీలిమిటేషన్‌పై ఇండియా కూటమి పార్టీలు ఏకతాటిపై ఉన్నాయని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసమే హడావుడిగా కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లులను ప్రవేశ పెడుతోందని ఆరోపించారు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా పార్లమెంట్ లో సమిష్టిగా పోరాడుతామని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఇండియా కూటమి అనుకూలంగానే ఉందని.. కానీ దానిని తీసుకువచ్చే విధానంపైనే అభ్యంతరాలు ఉన్నాయని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే పేర్కొన్నారు. రిజర్వేషన్ బిల్లుకు డీలిమిటేషన్‌ను ముడిపెట్టి కేంద్రం రాజకీయ కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు. రాజ్యాంగం లోని అధికారాలన్నింటినీ కార్యనిర్వాహక వర్గం తీసుకుంటోందన్నారు. కేవలం ప్రతిపక్ష పార్టీలను అణచివేయడానికే కేంద్ర ప్రభుత్వం ఇలా చేస్తోందన్నారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు వ్యతిరేకంగా తామంతా పార్లమెంట్‌లో ఐక్యంగా పోరాడుతామని ఖర్గే పేర్కొన్నారు. కనీసం జనగణన కూడా పూర్తి చేయకుండా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని విమర్శించారు.

# బిహార్‌లో ముగిసిన నితీష్ యుగం..

### సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన సమ్రాట్ చౌదరి



పాట్నా, ఏప్రిల్ 15: బిహార్ రాజకీయాల్లో ఒక సుదీర్ఘ అధ్యాయం ముగిసింది. దాదాపు రెండు దశాబ్దాల పాటు రాష్ట్రాన్ని పాలించిన నితీష్ కుమార్ తన పదవికి రాజీనామా చేయడంతో, భారతీయ జనతా పార్టీ (ఃఏఖ)కి చెందిన బలమైన నేత సమ్రాట్ చౌదరి బిహార్ నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. పాట్నాలోని లోక్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ సయ్యద్ అతా హస్నైన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు.2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే (ఔఆం) ఘనవిజయం సాధించిన తర్వాత, నితీష్ కుమార్ రికార్డు స్థాయిలో 10వ సారి సీఎంగా బాధ్యతలు చేపట్టారు. అయితే, అనూహ్య పరిణామాల మధ్య ఆయన క్రియాశీల రాష్ట్ర రాజకీయాల నుంచి తప్పుకుని రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. దీంతో బిహార్‌లో నితీష్ కుమార్ యుగం ముగిసి, బీజేపీ నేతృత్వంలోని సరికొత్త అధ్యాయం మొదలైంది. బిహార్‌కు బీజేపీ నుంచి ముఖ్యమంత్రి కావడం ఇదే తొలిసారి57 ఏళ్ల సమ్రాట్ చౌదరి రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చారు. ఆయన తండ్రి శకుని చౌదరి ఆరుసార్లు ఎమ్మెల్యేగా పనిచేశారు. తల్లి పార్వతీ దేవి కూడా ఎమ్మెల్యేగా సేవలందించారు. 1990లలో ఆర్జేడీ (ఖీఏఆ) ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన సామ్రాట్, 2018లో బీజేపీలో చేరారు. 2023లో బీహార్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా, 2024లో ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. నితీష్ కుమార్‌ను అధికారం నుంచి దించే వరకు తాను తలపాగా (మురేథా) తీయనని 2022లో ఆయన బహిరంగంగా శపథం చేశారు. నేడు నితీష్ స్థానంలో ఆయనే ముఖ్యమంత్రి పీఠాన్ని దక్కించుకోవడం గమనార్హం.బిహార్‌లో వెనుకబడిన తరగతులముఖ్యంగా కోయిరీ/కుష్వాహ సామాజిక వర్గాల్లో సమ్రాట్ చౌదరికి మంచి పట్టు ఉంది. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, సామాజిక సమీకరణాలను బ్యాలెన్స్ చేస్తూ బీజేపీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.సమ్రాట్ చౌదరి సీఎంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ ఆయనకు అభినందనలు తెలిపారు. 'సమ్రాట్ చౌదరి గారి నాయకత్వంలో బిహార్ అభివృద్ధిలో కొత్త శిఖరాలను చేరుకుంటుందని, సుపరిపాలన, ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పేర్కొన్నారు.

IYYALATELANGANA
ఇయ్యాల తెలంగాణ
మన భాష – మన యాస

# సంపాదకీయం

## హైబ్రీడ్ మోడల్ సాధ్యమా....


లోక్‌సభ సీట్ల సంఖ్యను భారీగా పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ప్రస్తుతం ఉన్న 543 స్థానాలను 850కి పెంచాలని ప్రతిపాదిస్తూ కేంద్రం గురువారం నాడు బిల్లులను ప్రవేశపెట్టనుంది. ఇందులో భాగంగా రాష్ట్రాల నుండి 815 సీట్లు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి 35 సీట్లు ఉండేలా ప్రణాళిక రూపొందించారు. రెండు వారాలుగా ఈ విషయంపై రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు సాగుతుండగా, ఎంపీలకు ఈ ముసాయిదా చట్టం ప్రతులను పంపిణీ చేయడంతో ఈ ప్రక్రియ అధికారికంగా ముందడుగు పడింది. రాజ్యాంగంలోని అధికరణ 82 ప్రకారం, ప్రతి జనాభా గణన తర్వాత రాష్ట్రాలకు కేటాయించే లోక్‌సభ సీట్లను జనాభా మార్పులకు అనుగుణంగా సర్దుబాటు చేయాలి. ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాల విభజన 1971 జనాభా గణన ఆధారంగా జరిగింది. 2001లో చేసిన 84వ రాజ్యాంగ సవరణ ప్రకారం, 2026 తర్వాత జరిగే మొదటి జనాభా గణన వరకు నియోజకవర్గాల సరిహద్దుల మార్పుపై నిషేధం ఉంది. అయితే, తాజా బిల్లులో ఈ నిబంధనను సవరించి, 2011 జనాభా గణన ఆధారంగానే ఈ పునర్విభజన ప్రక్రియను చేపట్టాలని కేంద్రం భావిస్తోంది.మహిళా రిజర్వేషన్ల అమలుతో ఈ డిలిమిటేషన్ ప్రక్రియ ముడిపడి ఉండటం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది. 2023లో ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టం ప్రకారం, లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33% సీట్లు కేటాయించాల్సి ఉంది. అయితే ఇది జనాభా గణన మరియు డిలిమిటేషన్ తర్వాతే సాధ్యమని ప్రభుత్వం గతంలో పేర్కొంది. తాజా ప్రతిపాదనల ప్రకారం సీట్ల సంఖ్యను 850కి పెంచితే, అందులో సుమారు 270 సీట్లు మహిళలకు రిజర్వ్ అవుతాయి. లోక్‌సభ స్థానాలను దాదాపు 50 శాతం పెంచాలన్న ప్రతిపాదనపై కాంగ్రెస్ పార్టీ స్పందిస్తూ.. ఈ ప్రక్రియ కేవలం అంకగణితంలా కాకుండా రాజకీయంగా అందరికీ సమన్యాయం చేసేలా ఉండాలని కోరింది. ముఖ్యంగా జనాభా నియంత్రణను సమర్థవంతంగా పాటించిన దక్షిణాది రాష్ట్రాలు, కేవలం జనాభా తక్కువగా ఉందన్న కారణంతో పార్లమెంట్‌లో తమ ప్రాతినిధ్యాన్ని కోల్పోకూడదని సోనియా గాంధీ అభిప్రాయపడ్డారు. ఉత్తరాది రాష్ట్రాలలో జనాభా పెరుగుదల ఎక్కువగా ఉన్నందున, సీట్ల పెంపు వల్ల వారికి అదనపు లబ్ధి చేకూరితే దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కినట్లు అవుతుందని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను పొడిగించిన ప్రభుత్వం, ఈ మూడు రోజుల ప్రత్యేక వ్యవధిలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. రేవంత్ రెడ్డి లాంటి నేతలు ప్రతిపాదిస్తున్న హైబ్రీడ్ మోడల్, రాష్ట్రాల మధ్య సీట్ల నిష్పత్తి మారకుండా సీట్లు పెంచే వ్యూహాలను కేంద్రం పరిగణనలోకి తీసుకుంటుందో లేదో వేచి చూడాలి. ఏది ఏమైనా, దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చేసే ఈ డిలిమిటేషన్ ప్రక్రియపై ఇప్పుడు దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోంది. నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం లోక్‌సభ స్థానాలను పెంచే ప్రక్రియను వేగవంతం చేస్తున్న తరుణంలో, స్టాలిన్ దీనిపై తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు.ముఖ్యమంత్రి స్టాలిన్ తన తాజా వీడియో సందేశంలో కేంద్ర ప్రభుత్వానికి తుది హెచ్చరించారు. కేవలం జనాభా ప్రాతిపదికన డిలిమిటేషన్ చేపడితే, దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది కేవలం బెదిరింపు కాదు.. తమిళనాడు ఎన్నడూ చూడని రీతిలో ఒక మహా ఉద్యమాన్ని చూస్తారు. ప్రతి కుటుంబం వీధిలోకి వస్తుంది, రాష్ట్రం మొత్తం స్తంభిస్తుంది అని ఆయన ఘాటుగా హెచ్చరించారు. 1950, 60లలో హిందీ వ్యతిరేక ఉద్యమాల సమయంలో డీఎంకే చూపిన ఉధృతిని మరోసారి దేశం చూస్తుందని ఆయన సంకేతాలిచ్చారు.తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించి జనాభాను నియంత్రించాయని, ఇప్పుడు జనాభా తక్కువగా ఉందని పార్లమెంట్‌లో సీట్లు తగ్గించడం అంటే అభివృద్ధి చెందిన రాష్ట్రాలను శిక్షించడమేనని స్టాలిన్ వాదిస్తున్నారు. జనాభా పెంచుకున్న రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు ఇచ్చి, నియంత్రించిన రాష్ట్రాలకు అన్యాయం చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఇది సమాఖ్య స్ఫూర్తిపై దాడి అని, దక్షిణాదిని రాజకీయంగా బలహీనపరిచే కుట్రని స్టాలిన్ అంటున్నారు. ఇండియా కూటమిలో కీలక సభ్యుడైన స్టాలిన్, ఈ విషయంలో కూటమి యొక్క గొంతుకగా మారారు. డిలిమిటేషన్ అనేది కేవలం అంకెల గారడీ కాకూడదని, అది రాజకీయ సమానత్వం కల్పించేలా ఉండాలని కూటమి డిమాండ్ చేస్తోంది. ఇప్పటికే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన హైబ్రీడ్ మోడల్ జనాభాతో పాటు జిఎస్‌డిపిని పరిగణనలోకి తీసుకోవడం పై కూటమిలో చర్చ జరుగుతోంది. రాష్ట్రాల మధ్య ఉన్న ఆర్థిక, సామాజిక వ్యత్యాసాలను పరిగణనలోకి తీసుకోకుండా ముందుకు వెళ్తే తీవ్ర ప్రతిఘటన ఎదురవుతుందని కూటమి స్పష్టం చేసింది.మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలంటే డిలిమిటేషన్ తప్పనిసరి అని కేంద్రం చెప్పడాన్ని స్టాలిన్ తప్పుబడుతున్నారు. మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ ఆ పేరుతో దక్షిణాది రాష్ట్రాల సీట్ల వాటాను తగ్గించే ప్రయత్నాన్ని సహించబోమని ఆయన స్పష్టం చేశారు. మహిళా కోటాను నియోజకవర్గాల పెంపుతో సంబంధం లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన, స్టాలిన్ హెచ్చరికలతో ఈ డిలిమిటేషన్ అంశం కేవలం తమిళనాడుకు పరిమితం కాకుండా మొత్తం దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి సమస్యగా మారుతోంది.

# చందేపల్లిలో అత్యంత వైభవోపేతంగా మహనీయుల విగ్రహావిష్కరణ మహోత్సవం



**అట్టహాసంగా అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ**

**ముఖ్య అతిథులుగా హాజరైన జే.బి రాజు, గొంగిడి సునీత, గోవింద్ నరేష్**



యాదాద్రి భువనగిరి / మోటకొండూరు, ఏప్రిల్ 15 (ఇయ్యాల తెలంగాణ) : మండల పరిధిలోని చందేపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ ల విగ్రహావిష్కరణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జే.బి రాజు, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ లు ముఖ్య అతిథులుగా హాజరై, మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వక్తలు మాట్లాడుతూ.. దేశంలో అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని, అలాగే అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, దేశాభివృద్ధికి బాబు జగజ్జీవన్ రామ్ చేసిన సేవలు చరిత్రలో చెరిగిపోనిది అని కొనియాడారు. వారి విగ్రహాలను ఒకే చోట ప్రతిష్టించడం గ్రామానికే గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. కేవలం విగ్రహాల ఏర్పాటుతోనే సరిపెట్టకుండా, వారు చూపిన బాటలో నడుస్తూ సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. విగ్రహాల ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన పట్నం రాయగిరి కుటుంబ సభ్యుల ఉదారతను అతిథులు కొనియాడారు. బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహ దాతలు పట్నం రాయగిరి సంజీవ, పట్నం రాయగిరి రితీష్, రఘు రాజు, హసిత్, అంబేద్కర్ విగ్రహ దాతలు పట్నం రాయగిరి రామచందర్, అంజయ్య, వీరస్వామి, యాదగిరి, నగేష్, శంకర్ సొంత నిధులతో విగ్రహాలను ఏర్పాటు చేసి గ్రామంలో మహనీయుల స్మృతిని చాటినందుకు గ్రామస్తులు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ కాంట్రాక్టర్ సుదగాని మల్లేష్ గౌడ్, సుప్రజ హాస్పిటల్ ఎండి శిగ విజయ్ కుమార్, దూదిపాల రవీందర్ రెడ్డి, ఎంఎస్ఎఫ్ జాతీయ నాయకులు సోమశేఖర్, నిమ్స్ ఆసుపత్రి సుశీల కుమారి, మంద శంకర్, జిల్లా నాయకులు నల్ల చంద్ర స్వామి, జిల్లా కార్యదర్శి గోసంగి పరమేష్, జిల్లా నాయకులు బూడిద జానీ, మండల అధ్యక్షుడు ఆదేపు శ్రీనివాస్, కార్యక్రమ నిర్వహణ కమిటీ అధ్యక్షులు బోట్ల నర్సింగరావు, కడిగళ్ళ నరసింహులు, గోసంగి పరమేష్, బోట్ల నగేష్, నిమ్మల నవీన్, కమిటీ సభ్యులు, అన్ని కులాల నాయకులు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. విగ్రహాల ఆవిష్కరణ సమయంలో ప్రజలు, యువకులు "జై భీమ్" నినాదాలతో గ్రామాన్ని హోరెత్తించారు.

# నవతరంగిణి ఆధ్వర్యంలో భారత రత్న అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు



హైదరాబాద్, ఏప్రిల్ 14 (ఇయ్యాల తెలంగాణ) : భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని నవతరంగిణి సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సుల్తాన్ షాహీ అశోక్ పిల్లర్ వద్ద బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు కె. రాములు, జాతీయ సఫాయి కర్మచారి మాజీ సభ్యులు చింతా సాంబ మూర్తి, బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం సురేందర్, బీజేపీ సీనియర్ నాయకులు ఎం.కుమార్ తదితరులు పాల్గొని బాబా సాహెబ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ సేవలను కొనియాడారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మేఘ రాణి అగర్వాల్, నాయకులు పి. లక్ష్మణ్, కె. దినేష్, సంఘ ప్రకాష్, టీడీపీ నాయకులూ నాగు నగేష్, జోగిందర్ సింగ్, బి వై శ్రీకాంత్, నాయకులూ బి. కరంజయ,సిద్దేశ్వర్, పద్మ, వీరమణి, ఎం.లక్ష్మణ్, దేవి సింగ్, పెంటప్ప, డి. దేవానంద్, నవతరంగిణి ఎం.ప్రేమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గౌలిపురాలో డల్లు సత్యనారాయణ 12వ వర్ధంతి వేడుకలు









చాంద్రాయణ గుట్ట , ఏప్రిల్ 15 (ఇయ్యాల తెలంగాణ) : కాంగ్రెస్ పార్టీకి డల్లు సత్తన్న అందించిన సేవలు ఎనలేనివని పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కీర్తి శేషులు డల్లు సత్యనారాయణ 12వ వర్ధంతిని పురస్కరించుకొని డల్లు యువసేన ఆధ్వర్యంలో గౌలిపురా డివిజన్ అంబికా నగర్ లో ప్రాంతంలో దివంగత డల్లు సత్యనారాయణ 12వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యాకూత్ పుర నియోజకవర్గ ఇన్ ఛార్జ్ ,కే, రవిరాజ్ . చార్మినార్ నియోజకవర్గ మాజీ ఇన్ ఛార్జ్ కే ,వెంకటేష్. టిపిసిసి మాజీ సెక్రెటరీ కృష్ణ కుమార్. గ్రేటర్ హైదరాబాద్ సెక్రటరీ డల్లు శివ. మాజీ ఉపాధ్యక్షులు రాజు యాదవ్, యాకత్ పుర ఏ బ్లాక్ ప్రెసిడెంట్ మామిడాల శ్రీనివాస్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ప్రజలకు ఎన్నో సేవలు అందించారని కొనియాడారు.

# భాగ్యనగర్ జిల్లా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ శుద్ధికరణ




హైదరాబాద్, ఏప్రిల్ 15 (ఇయ్యాల తెలంగాణ) : రాష్ట్ర బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు జంగమ్మెట్ బస్తీలో అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధికరణ కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ భాగ్యనగర్ జిల్లా సెక్రెటరీ పవన్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ శుద్దీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ సీనియర్ నాయకులు కౌడి సురేందర్, పొన్న వెంకటరమణ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే నరేష్ఉ, దయ్ కిరణ్ రెడ్డి, ముఖేష్ తో పాటు బస్తీ ప్రెసిడెంట్ సాగర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఛత్రినాకలో బాబా సాహెబ్ జయంతి వేడుకలు





చాంద్రాయణ గుట్ట, ఏప్రిల్ 15 (ఇయ్యాల తెలంగాణ) : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని పాతబస్తీ ఛత్రినాక చౌరస్తాలో ఏర్పాటు చేసిన బాబాసాహెబ్ జయంతి వేడుకల్లో ఛత్రినాక ఇన్ స్పెక్టర్ కోటేశ్వర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబెడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలను గుర్తు చేశారు. యువత అంబేద్కర్ అడుగు జాడల్లో ముందుకు వెళ్లాలని ఇందులో ముఖ్యంగా విద్య వైపు అడుగులు వేయాలని సూచించారు. చెడు మార్గంలో వెళ్లకుండా ఉండాలని క్రైమ్ కు దూరంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఛత్రినాక డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఆర్. కృష్ణ మూర్తి నాయుడు, ఎస్ ఐ త్రిమూర్తులు కార్యక్రమ నిర్వాహకులు సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు బండి నరేష్, వివిధ దళిత సంఘాల నేతలు ముక్కెర రమేష్, దార్ల యాదగిరి, పార్వతి నరేష్,ఎం ముత్యాలు, లలితమ్మ, ఆండాళమ్మ , సత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాబా సాహెబ్ జయంతి వేడుకలు



చాంద్రాయణ గుట్ట , ఏప్రిల్ 15 (ఇయ్యాల తెలంగాణ) : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భట్ట్ నగర్ లో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు పులికంటి నరేష్ చిన్నారులకు స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం చైర్మన్ నాగేశ్వర్ రావ్ , పి. బాబురావు , సాయి , సునీల్ , సోను,తదితరులు పాల్గొన్నారు

# సనత్ నగర్ బీజేపీ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బాబా సాహెబ్ జయంతి వేడుకలు

సనత్ నగర్ , ఏప్రిల్ 15 (ఇయ్యాల తెలంగాణ) : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని సనత్ నగర్ భారతీయ జనతా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బాబా సాహెబ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేడ్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం అంబేడ్కర్ ఎదుర్కొన్న సవాళ్ళను కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ను ఇబ్బందులకు గురి చేసిన తీరును వివరించారు. ఎన్నికల్లో సైతం అంబేద్కర్ను గెలవకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డుకున్నదని దత్తన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవి సుమన్, వై శ్రీనివాసరావు దళితరత్న అవార్డు గ్రహీత పొలిమేర సంతోష్ కుమార్, ఆకూరి శ్రీనివాసరావు, నర్సింగరావు, నరేష్, క్రాంతి కుమార్, లక్ష్మీనారాయణ, ప్రవీణ్ గౌడ్, రాజకుమారి అశ్విని శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబెడ్కర్ జయంతి వేడుకలు



నాంపల్లి , ఏప్రిల్ 15 (ఇయ్యాల తెలంగాణ) : డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పటేల్ నగర్ లో అంబెడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జగపతి మహేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన బాబాసాహెబ్ జయంతి వేడుకల్లో పలువురు నాయకులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం ధగర అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జగపతి శేఖర్ తో డి సి సి కార్యదర్శి ముంద్రాయి శ్రీనివాస్, బి ఆర్ ఎస్ నాయకులు మిసాల క్రాంతి యెల్లా వెంకటేష్, సేనాపతి వీరేష్ ఎల్ల శ్రీనివాస్ మల్లెపాగ వినోద్ కుమార్ శ్రీకాంత్ (కన్నా) బి ఆర్ ఎస్ నాయకులు పటేల్ నగర్ బస్తీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భానోదయ సంఘం సమీపంలో నెమలి హల్ చల్

చార్మినార్ , ఏప్రిల్ 15 (ఇయ్యాల తెలంగాణ) : భానోదయ సంఘం సమీపంలో నెమలి హల్ చల్ చేసింది. సమీపంలోని పోలీస్ ల్యాండ్ లేదా ఫలక్ నుమా ప్యాలస్ నుంచి దారి తప్పి వచ్చిన నెమలి భానోదయ సంఘం వీధుల్లో చక్కర్లు కొట్టింది. ఒక ఇంటిపై నుంచి మరో ఇంటి పైకి భోరున ఎగురుతూ అందరిని ఆకట్టుకుంది. క్షణాల వ్యవధిలోనే కనిపించకుండా పోయి అయ్యో ఎక్కడరా నెమలి అని చూపరుల మనస్సు దోచేసింది.

## రుమలే చెన్నాబసవియా చిత్రకళ ప్రదర్శన సామాన్యుడు నేర్చుకోవలసిన అనేక జ్ఞానవంతమైన విషయాలను తెలియజేస్తుందని రాష్ట్ర గవర్నర్ శివప్రసాద్ శుక్ల





ఇయ్యాల తెలంగాణ : చిత్రకళలపై నేటి యువతకు అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రసాద్ శుక్ల అన్నారు బుధవారం నాడు సాలార్జంగ్ మ్యూజియంలో 75వ వార్షికోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన రుమలే చెన్నాబసవియా చిత్రకళ ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. గాంధీజీతో పాటు స్వతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న చిన్న బసవయ్య అనేక ఉద్యమ కళాలను తో పాటు సామాన్యుడు నేర్చుకోవలసిన అనేక జ్ఞానవంతమైన చిత్రాలను గీయడం గొప్పతనం అని ఆయన గొప్పతనం అన్నారు. వర్ణ మైత్రి సొసైటీ చిత్రాలను భద్రంగా ఉంచడం ఎంతో గొప్ప పని అని గవర్నర్? అన్నారు. ఈ కార్యక్రమంలో సాలార్జంగ్ మ్యూజియం డైరెక్టర్ ప్రియాంక మేరీ ప్రాసెస్, ఎమ్మెల్సీ పీవీ.సురభి వాణి దేవి, తెలంగాణ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జర్నల్, అకౌంట్స్ ముఖ్య కార్యదర్శి చందా పాండి, ప్రిన్సిపల్ సెక్రటరీ టు గవర్నర్ దాన కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## చార్మినార్ ప్రతిష్టను చరిత్రత్మక వ్యాపార కేంద్రాల ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి యువకుని బాధ్యత:

### చార్మినార్ డీసీపీ ఖరే కిరణ్ ప్రభాకర్



ఇయ్యాల తెలంగాణ: ప్రపంచ ప్రఖ్యాతి గాలికిన చార్మినార్ ప్రతిష్టను చరిత్రత్మక వ్యాపార కేంద్రాల ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పాతబస్తీ యువకుని పై ఉందని తమరు అందరూ చదువుకున్న వారు బాధ్యతగా మెలగడం అలవాటు చేసుకోవాలని చార్మినార్ డీసీపీ ఖరే కిరణ్ ప్రభాకర్ అన్నారు బుధవారం చార్మినార్?పోలీస్ స్టేషన్ పరిధిలో చార్మినార్ డీసీపీ కిరణ్ ఖరే ఆధ్వర్యంలో, చార్మినార్ ప్రాంతంలోని దుకాణదారులు వీధి వ్యాపారుల నుండి అక్రమంగా "మామూల్" వసూలు చేస్తున్న వ్యక్తులకు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చార్మినార్ ఏసీపీ చంద్రశేఖర్ చార్మినార్ ఎస్హెచ్ఓ రామ్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖరే కిరణ్ ప్రభాకర్ మాట్లాడుతూ గుర్తించిన వ్యక్తులందరినీ ఎలాంటి దోపిడీ లేదా బెదిరింపులకు పాల్పడవద్దని కఠినంగా హెచ్చరించారు. ఏ ఉల్లంఘనకైనా రౌడీ షీట్లు తెరవడం, కేసులు నమోదు చేయడం, అరెస్టు చేయడం, రిమాండ్ చేయడం వంటి తక్షణ చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ఇది తుది హెచ్చరిక అని ప్రవర్తనను మార్చుకుని, చట్టబద్ధమైన జీవనోపాధి మార్గాలను అవలంబించడానికి ఇది చివరి అవకాశం అని, సంస్కరణల విధానాన్ని అనుసరించాలని పోలీసులు నొక్కి చెప్పారు.ఆక్రమణలకు దూరంగా ఉండటం, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడటం, పరిశుభ్రమైన మరియు క్రమబద్ధమైన వాతావరణాన్ని నిర్ధారించడం ద్వారా క్రమశిక్షణ పాటించాలని దుకాణదారులకు, వ్యాపారులకు సూచించారు. కీలక పర్యాటక కేంద్రంగా చార్మినార్ ప్రతిష్టను కాపాడటం మరియు దాని కార్యకలాపాలు సజావుగా సాగేలా చూడటంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.దోపిడీల పట్ల ఏమాత్రం సహనం చూపబోమని చార్మినార్ పోలీసులు పునరుద్ఘాటించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు సహకరించాలని వారు కోరారు. చార్మినార్ జోన్ పరిధిలో ప్రజల భద్రత దృశ్య పోలీస్ నిఘా పెంచుతున్నామన్నారు. హైదరాబాద్ లోని పాతబస్తీలో అర్ధరాత్రి ఒకటి గంటల వరకు షాపులకు అనుమతి ఇవ్వడం జరిగింది..ఒకటి గంటలకు దుకాణాలు మూసివేసే విధంగా చర్యలు చేపడుతున్నాం..పాత బస్తీలో డ్రగ్స్ గంజాయి వంటి మాదక ద్రవ్యాలను కట్టడి చేసేందుకు వివిధ శాఖల సమన్వయంతో తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాత్రి వేళలో పాత బస్తీలోని వివిధ ప్రాంతాల్లో పాత నేరస్తులు, ఆకతాయిలు చేతున్న గొడవల పై నిఘా పెంచాం. గంజాయి మత్తులో ప్రజలను ఇబ్బంది పెట్టినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటున్నారని పోలీస్ స్టేషన్ కు వచ్చే వివిధ కేసులకు సంబంధించిన పాత నేరస్తులకు సైతం డ్రగ్స్ టెస్టులను నిర్వహిస్తున్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రజలందరు సహకరించాలని యూత్ డ్రగ్స్ వాడినట్లయితే సమాచారం పోలీసులకు తెలియజేయాలి ఆయన కోరారు.

# నాటో కూటమి గతంలో లేదు.. భవిష్యత్తులో కూడా ఉండదు : డొనాల్డ్ ట్రంప్

ఇరాన్ తో యుద్ధం చేసే విషయంలో, హర్మూజ్ జలసంధి ని తిరిగి తెరిపించే విషయంలో నాటో కూటమి నుంచి ఎలాంటి సాయం అందకపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆ కూటమిపై ఇప్పటికే అనేకసార్లు విరుచుకుపడిన ఆయన.. తాజాగా మరోసారి ట్రూత్ సోషల్ వేదికగా విమర్శలు చేశారు. నాటో అమెరికాకు ఎప్పుడూ మద్దతుగా నిలువలేదని మండిపడ్డారు.అమెరికాకు అవసరమైనప్పుడు ఎప్పుడూ నాటో కూటమి అండగా లేదని, భవిష్యత్తులోనూ దాని నుంచి తమకు ఎలాంటి మద్దతు లభించదని ట్రంప్ వ్యాఖ్యానించారు. తమ దృష్టిలో నాటో కూటమి గతంలో లేదు, భవిష్యత్తులో ఉండబోదని అసహనం వ్యక్తంచేశారు. కాగా గత కొన్నిరోజులుగా నాటోపై ట్రంప్ విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. ఇటీవల కూడా నాటో కూటమిని ఒక కాగితపు పులిగా అభివర్ణించారు. కూటమి నుంచి వైదొలిగే యోచనలో ఉన్నట్లు సంచలన ప్రకటన చేశారు. మరోవైపు అమెరికాలో జన్మించిన తొలి పోప్ లియో-14 అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్‌ల మధ్య జగడం



మరింత ముదురుతోంది. పోప్‌ను ఉద్దేశిస్తూ ట్రంప్ మంగళవారం ఓ పోస్టు పెట్టారు. గత రెండు నెలల్లో ఇరాన్ దాదాపు 42 వేల మంది అమాయకులైన నిరసనకారులను బలిగొన్నదని ట్రంప్ ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆ దేశం వద్ద అణ్వాయుధాలు ఉండటం సరైనది కాదని ఉద్ఘాటించారు. ఈ విషయం పోప్ లియోకు అర్థమయ్యేలా ఎవరైనా చెప్పాలంటూ ఎద్దేవా చేశారు.పశ్చిమాసియా యుద్ధంపై పోప్ చేసిన వ్యాఖ్యలపై ట్రంప్ ఘాటుగా స్పందించారు. దాంతో ఇరువురి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. నాటో నుంచి వైదొలిగే యోచనలో ఉన్నట్లు ట్రంప్ ప్రకటన నేపథ్యంలో.. యూరప్ ప్లాన్ బీపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది. ఒకవేళ అమెరికా కూటమి నుంచి వైదొలిగితే.. ప్రస్తుత సైనిక వ్యవస్థలను ఉపయోగించి తనను తాను రక్షించుకోగలిగే ఒక ప్రత్యామ్నాయ ప్రణాళికను యూరప్ రూపొందిస్తున్నదని మీడియాలో కథనాలు వస్తున్నాయి. 'యూరోపియన్ నాటో' పేరుతో ఈ ప్రతిపాదనపై అధికారులు కృషి చేస్తున్నట్లు కథనాలు వెలువడ్డాయి.

# ఫెమా ఉల్లంఘన ఆరోపణలు.. ఆప్ ఎంపీ ఇల్లు, వ్యాపార సంస్థలపై ఈడీ దాడులు

ఆమ్ ఆద్మీ పార్టీ నేత రాజ్యసభ సభ్యుడు అశోక్ కుమార్ మిట్టల్ నివాసం, వ్యాపార సంస్థలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇవాళ ఉదయం ఏకకాలంలో సోదాలు మొదలుపెట్టింది. విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టాన్ని ఉల్లంఘించారనే ఆరోపణల నేపథ్యంలో ఈ సోదాలు చేపట్టినట్లు ఈడీ అధికారులు తెలిపారు. ఈ సోదాలపై వివరణాత్మక ప్రకటనను త్వరలో వెల్లడిస్తామని అన్నారు.వ్యాపారవేత్త, విద్యావేత్త అయిన అశోక్ కుమార్ మిత్తల్ లవ్లీ గ్రూప్‌కు అధిపతిగా ఉన్నారు. ఈ గ్రూప్ ఒక యూనివర్సిటీ సహా పలు వ్యాపార సంస్థలను



నడుపుతోంది. ఈ వ్యాపారాలకు సంబంధించి ఆయన ఫెమా నిబంధనలను ఉల్లంఘించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయన నివాసంపైన, ఆయనకు సంబంధించిన వ్యాపార సంస్థలపైన ఈడీ ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నది. అశోక్ మిత్తల్ రాజ్యసభలో ఆప్ ఉపనేతగా ఎన్నికైన కొన్ని రోజులకే ఈడీ సోదాలు నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది.కాగా, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్లమెంటులో గళమెత్తడానికి తమ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా భయపడుతున్నారనే కారణంతో ఇటీవల ఆమ్ ఆద్మీ పార్టీ ఆయనను రాజ్యసభలో తమ పార్టీ ఉపనేత స్థానం నుంచి తొలగించింది. ఆయన స్థానంలో పంజాబ్ ఎంపీ అశోక్ కుమార్ మిత్తల్‌ను నియమించింది. ఈ నియామకం జరిగిన కొద్ది రోజులకే ఈడీ సోదాలు నిర్వహిస్తోంది. జలంధర్, చండీగఢ్ విభాగాలకు చెందిన ఈడీ అధికారులు ఈ సోదాల్లో పాల్గొన్నారు.

# వారసత్వ కట్టడాలకు అంతర్జాతీయ హంగులు

### దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడమే లక్ష్యంగా పర్యాటక అభివృద్ధి

### ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీతో కలిసి చార్మినార్, చౌమొహల్లా ప్యాలస్ ను సందర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్, ఏప్రిల్ 15 (ఇయ్యాల తెలంగాణ): చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద ను అంతర్జాతీయ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ గౌతమి, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున రావుతో కలిసి ఆయన చార్మినార్, చౌమొహల్లా ప్యాలస్ ను సందర్శించారు. ఈ సందర్భంగా చార్మినార్ తో పాటు పరిసర ప్రాంతాల్లో కలియ తిరుగుతూ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. చారిత్రక కట్టడాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగా మచిలీ కమాన్ పునరుద్ధరణ కోసం ఇప్పటికే కులీ కుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఖిఖీఆం) రూ. 3.64 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ పనులకు సంబంధించి త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు. అలాగే షేర్-ఇ-బాతిల్ కమాన్ రినోవేషన్ పనులను కూడా తక్షణమే చేపట్టాలని, చార్మినార్ వద్ద ఉన్న ఫౌంటైన్‌ను పర్యాటకులను ఆకర్షించేలా సుందరీకరించాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి ఆదేశాల



మేరకు రూపొందించిన నూతన పర్యాటక విధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నట్లు జూపల్లి తెలిపారు. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య (ఖఖఖ) పద్ధతిలో మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా అటు ఆదాయం, ఇటు స్థానికులకు ఉపాధి పెరుగుతుందని చెప్పారు. నగర వారసత్వ సంపదపై ప్రత్యేక దృష్టిహైదరాబాద్ నగరాన్ని పర్యాటక పరంగా ప్రపంచ పటంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి వివరించారు. దేశ విదేశాల నుండి వచ్చే పర్యాటకుల కోసం అన్ని సౌకర్యాలు కల్పించి, నగర వారసత్వ సంపదను కాపాడుతూనే ఆధునిక హంగులు అద్దుతామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు

# వందేమాతరం పాడని ఇద్దరు కార్పొరేటర్లపై ఎఫ్ఐఆర్ నమోదు



ఇండోర్: మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ మున్సిపాల్టీకి చెందిన ఇద్దరు కార్పొరేటర్లు.. వందేమాతరం గీతాన్ని ఆలపించని విషయం తెలిసిందే. మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశం సమయంలో జాతీయ గీతం వందేమాతరాన్ని పాడేందుకు నిరాకరించారు. ఏప్రిల్ 8వ తేదీన ఈ ఘటన జరిగింది. కాంగ్రెస్ కార్పొరేటర్ ఫౌజియా షేక్ ఆలిమ్ వందేమాతర గీతం పాడేందుకు వ్యతిరేకించారు. ఇస్లామిక్ విశ్వాసాల ప్రకారం ఆ పాట పాడలేనని చెప్పిందామె. మరో కార్పొరేటర్ రూబినా ఇక్బాల్ ఖాన్ కూడా ఫౌజియాకు మద్దతు పలికింది. స్వతంత్ర్య కార్పొరేటర్‌గా గెలిచిన రూబినా ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆ ఇద్దరు జాతీయ గీతాన్ని ఆలపించేందుకు నిరాకరించారు. బీజీరోడ్డ పోలీసు స్టేషన్‌లో 196 బీఎన్ఎస్ సెక్షన్ కింద ఫౌజియా, రుబినాపై కేసు నమోదు అయ్యింది. ఆ ఇద్దరికీ సమన్లు ఇచ్చిన పోలీసులు గడిచిన రెండు రోజుల పాటు వారిని విచారించారు. వారి వద్ద నుంచి వాంగ్మూలం తీసుకున్నట్లు పోలీసులు చెప్పారు. కాగ్నిజల్ అఫెన్స్‌గా భావిస్తూ ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. సమగ్రరీతిలో ఈ కేసును విచారిస్తున్నట్లు చెప్పారు.

## సింగరేణి డిస్పెన్సరీలో తాగునీటి కటకటా.. మూడు నెలలుగా మూలన పడిన ప్యూరిఫైడ్ యంత్రం



రామగిరి, ఏప్రిల్ 15 : సింగరేణి అర్జీ డివిజన్‌లోని సెంటినరీ కాలనీలో ఉన్న అర్జీ-3 డిస్పెన్సరీలో తాగునీటి సమస్య తీవ్రంగా మారింది. గత మూడు నెలలుగా ప్యూరిఫైడ్ వాటర్ యంత్రం పనికిరాకుండా మూలన పడివుండగా దానిని మరమ్మతు చేయడంలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నదని స్థానికులు ఆరోపిస్తున్నారు. డిస్పెన్సరీలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది, ఉద్యోగులు, అలాగే చికిత్స కోసం వచ్చే కార్మికులు వారి కుటుంబ సభ్యులు త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ముఖ్యంగా వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో నీటి అవసరం పెరిగినా, సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ విషయంపై పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందన లేకపోవడం వల్ల పరిస్థితి మరింత దిగజారిందని తెలిపారు. తక్షణమే ప్యూరిఫైడ్ వాటర్ యంత్రాన్ని మరమ్మతు చేసి, తాగునీటి సరఫరా పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, డిస్పెన్సరీలో తాగునీటి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

## 'వేసవి దాహార్తి తీర్చడం హర్షనీయం'

### 12 బెటాలియన్ కమాండెంట్ వీరయ్య



రామగిరి, ఏప్రిల్ 15 : వేసవిలో వివిధ ప్రాంతాలకు వెళ్లే వారికి తాగునీరు లభించక ఎంతో ఇబ్బందులు పడతారని, అయితే అలాంటి వారి దాహార్తి తీర్చేందుకు స్వచ్ఛందంగా జిగిని సమస్త ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయమని నల్లగొండ అనపర్తి 12వ బెటాలియన్ కమాండెంట్ వీరయ్య అన్నారు. బుధవారం జగిని టెక్స్ టైల్స్, జగిని దంత వైద్యశాల సంయుక్త 12వ బెటాలియన్ ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవి కాలంలో పాదాచారుల దప్పిక తీర్చడానికి గత పదకొండు సంవత్సరాల నుండి ఇక్కడ చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జగిని ఆదిత్య, జగిని వెంకన్న, అడిషనల్ నాగేశ్వర్‌రావు, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి బ్యాచ్ అరెస్టు

శామీర్ పేట,మేడ్చల్ జిల్లా, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొల్తూరులో గంజాయి అమ్ముతున్న ముఠాను ఎస్ఓటి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొల్తూరు నుంచి తుర్కపల్లి వెళ్లే ఓ గ్రౌండ్లో గుట్టు చప్పుడు కాకుండా గంజాయి అమ్ముతున్నట్లు ముందస్తు సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. కొల్తూర్ ప్రాంతాల్లో13 మంది గంజాయి అమ్ముతుండగా పోలీసులు దాడులు చేశారు. ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకోగా మరో ఏడు మంది పరారయ్యారు. వీరి వద్దనుండి సుమారు రెండు లక్షల వరకు విలువ చేసే 3 కిలోల గంజాయిని, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని తుర్కపల్లిలోని జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్కు అప్పగించారు.

# రైతులను ముంచేస్తున్న నకిలీ విత్తనాలు

హైదరాబాద్, ఏప్రిల్ 15, (న్యూస్ పల్స్)రైతన్న నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని అక్ర మ విత్తన వ్యాపారులు మళ్లీ పడగ విప్పుతున్నారు. ప్రభుత్వం కఠినంగా నిషేధించిన హెచ్‌టీబీటీ లేదా 'గ్లైసిల్' పత్తి విత్తనాలు మార్కెట్‌లో గుట్టుచప్పుడు కాకుండా అమ్ముడవుతున్నాయి. గత ఏడాదితో పోలి స్తే ఈ సీజన్‌లో వీటి వాడకం దాదాపు 25 నుంచి 30 శాతం వరకు పెరిగినట్టు వ్యవసాయరంగ నిపుణులు అంచనా వేస్తున్నారు.నిషేధిత విత్తనాలు ప్రధానంగా పొరుగు రాష్ట్రాల నుంచి దిగుమతి అవుతున్నాయి. మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాల మీదుగా భారీ గా గ్లైసిల్ విత్తనాలు రాష్ట్రంలోకి వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా, ఎన్టీఆర్, గుంటూ రు జిల్లాల పరిసర ప్రాంతాల నుంచి ఖమ్మం, సూర్యాపేట జిల్లాలకు ఈ విత్తనాల రవాణా యథేచ్ఛగా సాగుతున్నది. కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు ప్రాంతం నుంచి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లోకి కూడా అక్రమంగా విత్తనాలు చేరుతున్నాయి. అధికారుల దాడుల్లో కొంతమేర విత్తనా లు పట్టుబడుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో విక్రయాలు మాత్రం ఆగడం లేదని సమాచారం.గ్లెసిల్ పత్తి విత్తనాలను ప్రభుత్వం నిషేధించింది. అయితే ఏంటట.. అంటూ వ్యాపారులు హెచ్‌టీబీటీ అని పిలిచే ఈ పత్తి విత్తనాలను మార్కెట్‌లో గుట్టుచప్పుడు కాకుండా అమ్ముతున్నారు. అంతేకాదు ఈ సీజన్‌లో ఈ విత్తనాల వాడకం 30 శాతం వరకు పెరిగింది! మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుల నుంచి రాష్ట్రంలోకి భారీగా గ్లైసిల్ పత్తి విత్తనాలు అక్రమంగా రవాణా అవుతున్నాయి.గ్లైసిల్ విత్తనాలకు వాడే గ్లైఫోసేట్ రసాయనం కార ణంగా నేలలో ఉండే 'నైట్రోజన్ ఫిక్సింగ్' బ్యాక్టీరియా సుమారు 40 శాతం వరకు తగ్గిపోతున్నట్లు నిపుణులు చెబుతున్నా రు. దీనితో భూమి నిస్సారంగా మారుతున్నది. భవిష్యత్తులో పంటలు పండక భూములన్నీ ఎడారిగా మారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక, మహారాష్ట్రలో గడ్డి మందుపై నిషేధం లేకపోవడంతో అక్కడి నుంచి కొంతమంది తెచ్చి ఇక్కడి రైతులకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిసింది.

ప్రారంభంలో కలుపు నివారణ ఖర్చు త గ్గుతుందని రైతులు భావించినప్పటికీ, మూ డేండ్ల తర్వాత భూమి నిస్సారంగా మారడంతో ఖర్చు ఎకరాకు రూ. 10,000 నుంచి రూ.15,000 వరకు పెరుగుతున్నది.గ్లైఫోసేట్ వంటి ఘాటైన రసాయనాల వల్ల నేలలోని మేలు చేసే సూక్ష్మజీవులు నశించి భూమి నిస్సారంగా మారుతుంది. భవిష్యత్తులో పంటలు పండని ఎడారిగా మారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పంటలపై స్ప్రే చేసే కలుపు సంహారక మందుల వల్ల గాలి కాలుష్యం పెరిగి, వాటిని పీల్చే రైతులు, కార్మికుల ఊపిరితిత్తులు దెబ్బతింటాయని చెబుతున్నారు. చర్మ వ్యాధులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదం పొంచి ఉన్నద ని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అనుమతి లేని విత్తనాలను అమ్మడం, వాడటం చట్టప్రకారం నేరం. పట్టుబడితే జరిమానాలతోపాటు జైలు శిక్ష కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందిఇప్పటికైనా మన నేలను కాపాడుకోవడం ప్రభుత్వంతోపాటు మనందరి బాధ్య త. భూదేవిని రక్షించాలంటే అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని గ్లైసిల్ విత్తనాల మూలాలను అణచివేయాలి. అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలి. రైతులు కూడా తక్షణ లాభాల కంటే నేల ఆరోగ్యాన్ని ముఖ్యంగా భావించాలి. వ్యవసాయశాఖ సమన్వయంతో సరిహద్దుల వద్ద నిఘా పెంచి, గ్రామాల్లో గ్లైసిల్ వాడకం వల్ల కలిగే నష్టాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.గ్లైసిల్ విత్తనాలకు వాడే గ్లైఫోసేట్ రసాయనం కారణంగా నేలలో ఉండే 'నైట్రోజన్ ఫిక్సింగ్' బ్యాక్టీరియా సుమారు 40 శాతం వరకు తగ్గిపోతున్నట్టు నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ విత్తనాలకు వాడే రసాయనాలు, పంటపై పిచికారీ చేసే మందుల వల్ల వ్యవసాయ కార్మికుల్లో శ్వాసకోశ, చర్మ సంబంధిత వ్యాధులు 20 శాతంపైగా ఎక్కువగా నమోదవుతున్నాయని ప్రాథమిక అధ్యయనాలు చెబుతున్నాయి.నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే కేసులేగ్లైసిల్ పత్తి విత్తనాలు, గ్లైఫోసేట్ వంటి నిషేధిత గడ్డి మందులు వాడటం వల్ల భూసారం దెబ్బతింటుంది. అవి మనుషుల ఆరో గ్యానికి కూడా ప్రమాదకరం. రైతు లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగిన దుకాణాల్లోనే నాణ్య మైన పత్తి విత్తనాలు కొనుగోలు చేయాలి. నిషేధిత విత్తనాలు వాడితే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉ ంది. మేము తనిఖీలు నిర్వహిస్తున్నాం అని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నప్పటికీ, అవి చిన్నపాటి వ్యాపారులకే పరిమితమవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ దందా వెనుక ఉన్న అసలైన పెద్దలపై చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనుకంజ వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా వేల ఎకరాల్లో గ్లైసిల్ పత్తి సాగవుతున్నట్టు అంచనా ఉన్నా, చర్యలు మాత్రం నామమాత్రంగానే ఉన్నాయని రైతులు అంటున్నారు.నాణ్యమైన విత్తనాలు వేసుకున్న రైతులు సకాలంలో పత్తి పంటను కోయగా, గ్లైసిల్ విత్తనాలు వాడిన రైతుల పంట మాత్రమే ఆలస్యంగా చేతికి వచ్చిందని చెబుతున్నారు. దీంతోపాటు మహారాష్ట్రలో గడ్డి మందుపై నిషేధం లేకపోవడంతో అక్కడి నుంచి తెచ్చి ఇక్కడి రైతులకు అధిక ధరలకు అమ్ముతున్నట్టు తెలిసింది.

## అన్న తమ్ముళ్లు కేబినెట్ లో ఉంటే తప్పేంటీ...

### జగ్గారెడ్డి కొత్త లాజిక్..


మెదక్, ఏప్రిల్ 15, (న్యూస్ పల్స్)మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం డబ్బులు లేకుంటే రాజకీయం లేదని పేర్కొన్నారు. అదే సమయంలో కేబినెట్ విస్తరణకు సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటని ప్రశ్నించారు. ఇక తనకు పీసీసీ పదవి ఇవ్వాలని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపైనా జగ్గారెడ్డి స్పందించారు.రాష్ట్ర రాజకీయాలు, మంత్రి పదవులు, ఎన్నికల్లో ధన ప్రవాహం సహా అనేక అంశాలపై గాంధీ భవన్ వేదికగా మీడియాతో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. మంత్రి పదవులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన జగ్గారెడ్డి.. కోమటిరెడ్డి బ్రదర్స్ ఇద్దరికీ కేబినెట్‌లో చోటు ఉండాలన్నారు. మంత్రి పదవి కావాలంటూ గత కొన్ని రోజులుగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పట్టుబడుతున్న వేళ.. జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ప్రస్తుతం తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంత్రివర్గంలో కొనసాగిస్తూనే.. ఆయన సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కూడా మంత్రి పదవి ఇవ్వాలని జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఇద్దరూ కేబినెట్‌లో ఉంటే తప్పేంటని జగ్గారెడ్డి ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా తాను ఇదే చెప్తానని స్పష్టం చేశారు. ప్రస్తుత సమయంలో డబ్బులు లేకుండా రాజకీయం లేదని జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరు డబ్బు పెడితే వాళ్లే నాయకులు అవుతున్నారని చెప్పారు. ఒక ఎమ్మెల్యేగా గెలవాలి అంటే రూ.100 కోట్లు ఖర్చు అవుతున్నాయని పేర్కొన్నారు.ఇక తనను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షుడిగా నియమించాలని ఇటీవల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపైనా జగ్గారెడ్డి స్పందించారు. ఆయన మాట్లాడుతూ ఫ్లోలో పీసీసీ చీఫ్ జగ్గారెడ్డి అని అన్నారనని.. అది కూడా ఏ 3 ఏళ్లకో 4 ఏళ్లకో అన్నట్లు చెప్పారని వెల్లడించారు. ఇప్పుడు అది చర్చ కాదని కొట్టిపారేశారు. ఇక పీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్ కొనసాగవచ్చని తెలిపారు. గ్రామాల్లో రెడ్డిలు, బీసీలు కలిసి ఉంటామని.. కలిసి పని చేస్తామని జగ్గారెడ్డి క్లారిటీ ఇచ్చారు. అదే సమయంలో పీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్ పేరును తానే ప్రతిపాదించానని.. రెడ్లు అంతా సపోర్ట్ చేస్తేనే ఆయన పీసీసీ చీఫ్ అయ్యారని జగ్గారెడ్డి తెలిపారు.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో తాము అంతా కలిసే ఉన్నామని.. తమ బంధాన్ని చెడగొట్టొద్దని జగ్గారెడ్డి హితవు పలికారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి ఓసీ అని.. ఆ పార్టీ అధ్యక్షుడు ఓసీ అని పేర్కొన్న జగ్గారెడ్డి.. అప్పుడు ఎవరూ ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. 10 ఏళ్లు ఎవరైనా దళితుడిని సీఎం ఎందుకు చేయలేదని అడిగారా అని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్‌కు మీడియా భయపడిందని జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

## జెనెసిస్ పాఠశాలలో ఆరైవ్ ఆలైవ్ అవగాహనా సదస్సు

హైదరాబాద్,సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జెనెసిస్ పాఠశాలలో ఆరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రతా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి అదనపు డిసిపి సుదర్శన్ హాజరై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరగా బయలుదేరండి , నిదానంగా వెళ్లండి, సురక్షితంగా చేరుకోండిఅనే నినాదాన్ని అదనపు డీసీపీ సుదర్శన్ గుర్తు చేశారు.హెల్మెట్ ధరిస్తే జుట్టు రాలిపోతుందనేది కేవలం అపోహ మాత్రమేనని, హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాలకే ముప్పు తెస్తుందని హెచ్చరించారు. ప్రాణం ఉంటేనే కుటుంబానికి భరోసా ఉ ంటుందని గుర్తు చేశారు.ప్రస్తుతం జరుగుతున్న ప్రమాదాల్లో ఎక్కువగా యువత, విద్యార్థులే బాధితులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే వారిలో మార్పు తెచ్చేందుకు ఇటువంటి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి పోలీసులు విద్యార్థులు స్కూల్ యాజమాన్యం సిబ్బంది పాల్గొన్నారు

## 43 డిగ్రీలు దాటిన ఎండలు

నల్గొండ, ఏప్రిల్ 15, (న్యూస్ పల్స్)తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం నిప్పుల కొలిమిని తలపిస్తోంది. ఏప్రిల్ నెల సగం కూడా గడవకముందే భానుడు తన ఉగ్రరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. గత కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఉ ష్ణోగ్రతలు అసాధారణంగా పెరుగుతున్నాయి. సాధారణంగా మే నెలలో ఉండే ఎండలు ఇప్పుడు ఏప్రిల్‌లోనే కనిపిస్తుండటంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో అత్యధికంగా 43.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాబోయే ఐదు రోజుల్లో ఎండలు 45 డిగ్రీలు దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క ప్రజలకు జాగ్రత్తలు సూచించారు.తెలంగాణలో భానుడు ఉగ్రరూపం దాల్చుతున్నాడు.



నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. ఏప్రిల్ మధ్యలోనే ఎండలు ఇలా ఉంటే మే నెల పరిస్థితి ఏంటని ప్రజలు భయపడిపోతున్నారు. తీవ్రమైన ఎండలకు తోడు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. కూలర్లు, ఏసీలను ఆశ్రయిస్తూ ఉపశమనం పొందుతున్నారు. వాతావరణ శాఖ నివేదికల ప్రకారం.. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల సెల్సియస్‌ను దాటి నమోదయ్యాయి. ఉదయం 8 గంటల నుంచే ఎండ తీవ్రత మొదలవుతుండగా.. మధ్యాహ్నం 12 తర్వాత బయటకు రావాలంటే బెంబేలెత్తాల్సిన పరిస్థితులు ఉన్నాయి.రాష్ట్రవ్యాప్తంగా నమోదైన ఉ ష్ణోగ్రతలను పరిశీలిస్తే.. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అడవి దేవులపల్లి మండలంలో అత్యధికంగా 43.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. జగిత్యాల జిల్లా కోరుట్లలో 43.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయింది. ఆ తర్వాత నిర్మల్ 43.3 డిగ్రీల సెల్సియస్, నిజామాబాద్ 43.3, ఆదిలాబాద్ 43.2, సిద్దిపేట 42.9, కామారెడ్డి 42.8, కరీంనగర్ 42.8, మంచిర్యాల 42.8, సిరిసిల్ల 42.8, సంగారెడ్డి 42.8, గద్వాల 42.7, ఆసిఫాబాద్ 42.7, నాగర్ కర్నూల్ 42.7, పెద్దపల్లిలో 42.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు రికార్డయినట్లు చెప్పారు. మరో ఐదు రోజుల పాటు ఎండల తీవ్రత మరింత ఎక్కువగా ఉ ంటుందని ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు పైగా నమోదవుతాయని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.గత కొద్దిరోజులుగా విపరీతంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. తీవ్రమైన ఎండలు ఉంటున్న నేపథ్యంలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటికి రావొద్దని కోరారు. 'ప్రజలందరూ ఉదయం 6 నుండి 10 గంటల వరకు మీ మీ పనులను ముగించుకుని ఇంటివద్దే ఉండడం శ్రేయస్కరం. తప్పని పరిస్థితులలో బయటికి వచ్చినట్లయితే.. తల మీద టోపీ, లేదా టవల్, లేదా మరేదైనా వస్త్రాలు ఉపయోగించడం అవసరం, సురక్షితం కూడా. ఈ విధమైన చర్యలు తీసుకొనట్లైతే ఎండదెబ్బకు గురి అయ్యే అవకాశం ఉంటుంది. చాలా మంది ఎండదెబ్బ తగిలి అస్వస్థతలకు గుర్తవుతున్నారు.ఈ మధ్య మేం గ్రామాలలో పర్యటించినప్పుడు కూడా ఈ విషయాలు మా దృష్టికి వచ్చాయి. ఎండదెబ్బకి ఎవరు కూడా గురికాకూడదు.. అది అనేక రకాల ఆరోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుంది. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఈ సంవత్సరం కూడా పంచాయత్ రాజ్ శాఖ నుంచి మేజర్ గ్రామ పంచాయతీలలో, మండల కేంద్రాలలో చలివేంద్రాలు పెట్టి గ్రామాలలో కాని పట్టణాలకు కానీ వచ్చే వారికి మంచి నీరు అందించే లక్ష్యంతో మా పంచాయత్ రాజ్ కమిషనర్ ద్వారా జిల్లా పంచాయతి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.' అని సీతక్క వెల్లడించారు.

## కాసులు కురిపిస్తున్న ఓపెన్ బార్లు



హైదరాబాద్, ఏప్రిల్ 15, (న్యూస్ పల్స్) మామూళ్ళ మత్తులో అధికారులు తూగుతుండగా మద్యం దుకాణ వ్యాపారులు ఇష్టారీతిగా దందా కొనసాగిస్తూ భారీ స్థాయిలో వినియోగదారుల జేబుకు చిల్లు పెడుతున్నారు. నిబంధనలను పక్కనబెట్టి వైన్స్ మాఫియా పెట్రేగిపోతుంది. రామచంద్రపురం మండల పరిధిలో వైన్స్ షాపుల చుట్టూ జరుగుతున్న అక్రమాలు రోజురోజుకూ బహిరంగ రూపం దాల్చుతున్నాయి.పార్కింగ్ పేరుతో చూపిస్తున్న ప్రదేశాలు పూర్తిస్థాయి ఓపెన్ బార్లుగా మారిపోయాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. వాహనాల్లో కూర్చొని మద్యం సేవించడం, కార్ల దగ్గరకే మద్యం సరఫరా చేయడం వంటి ఘటనలు నిత్యకృత్యంగా మారినట్లు చెబుతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్లను ఆసరాగా చేసుకుని ఓపెన్ ప్లేస్లలో భారీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నారు. మ్యాచ్ల వీక్షణ పేరుతో టేబుళ్లను, కుర్చీలు ఏర్పాటు చేసి బహిరంగంగా మద్యం సేవనానికి అవకాశం కల్పిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో రాత్రివేళల్లో పెద్ద ఎత్తున గుంపులుగా చేరి హంగామా చేస్తున్నట్లు చెబుతున్నారు.కొన్ని వైన్స్ షాపులు పర్మిట్ గదుల పరిమితులను పట్టించుకోకుండా పెద్ద హాళ్లు ఏర్పాటు చేసి భారీ సంఖ్యలో మద్యం ప్రియులను కూర్చోబెడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది నిబంధనలకు విరుద్ధం. భారీ స్థాయిలో షెడ్లను ఏర్పాటు చేసి మినీ బార్లుగా తీర్చిదిద్ది మద్యం ప్రియుల జేబులు గుల్ల చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.అంతేగాకుండా పార్కింగ్ స్థలాల్లో కార్లలోనే మద్యం సేవించడం, షాప్ సిబ్బంది కార్ల దగ్గరకే వెళ్లి మద్యం అందించడం బహిరంగంగా కొనసాగుతుంది. ఇది చట్టాలను బహిరంగంగా ఉ ల్లంఘించడమేనని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం యజమానులు ధనార్జనే ధ్యేయంగా ఇష్టారీతిగా అమ్మకాలు చేపడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మద్యం వ్యాపారులు బహిరంగంగా అక్రమాలకు పాల్పడుతున్నాఅబ్కారీ శాఖ షరా మామూళ్ళే అన్నట్లుగా వ్యవహరిస్తోంది. నెలవారీగా సంబంధిత అధికారులకు పెద్ద ఎత్తున మామూళ్ళు అందుతున్నాయని, అందుకే మద్యం దుకాణాల వైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా విజిలెన్స్ అధికారులతో పాటు ఎక్సైజ్, పోలీసు అధికారులు వెంటనే ప్రత్యేక తనిఖీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## 'ధాన్యం విక్రయాల్లో రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి'



అర్వపల్లి, ఏప్రిల్ 15 : ధాన్యం విక్రయాల్లో రైతులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని అర్వపల్లి తాసీల్దార్ శ్రీకాంత్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని లోయపల్లి, సూర్యానాయక్ తండా, కాసర్లపహాడ్, అర్వపల్లి, పర్సాయపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రం ఏర్పాటు ద్వారా రైతులకు ప్రయోజనం చేకూరడంతో పాటు మద్దతు ధర లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జలేనీదర్, సీసీలు యాదగిరి, నాగార్జున, సర్పంచులు వల్లపు గంగయ్య, కేలోతు కాంతమ్మ హరిలాల్, లూనావత్ కృష్ణ, మంచాల లలిత రామూర్తి, చిల్లంచర్ల విద్యాసాగర్, అవిలయ్య, మహేశ్, సెంటర్ నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పునర్విభజనతో కొత్త స్థానాలు..

### రిజర్వేషన్లు ఇవే-ఈ సీట్ల కుదింపు..!!

హైదరాబాద్ ,తెలంగాణ రాజకీయ ముఖచిత్రం మారిపోనుంది కేంద్రం మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటుగా డీ లిమిటేషన్ అమలుకు సిద్దమైంది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఈ బిల్లుల ఆమోదం దిశగా కసరత్తు చేస్తోంది.తెలంగాణ సీఎం రేవంత్ నియోజకవర్గాల పెంపును వ్యతిరేకిస్తున్నారు. కాగా, కేంద్రం ఇప్పటికే 2011 జనాభా లెక్కల ప్రకారం పునర్విభజనకు సిద్దమైంది. దీంతో కొత్తగా వచ్చే ఎంపీ స్థానాలు రిజర్వేషన్ల పైన దాదాపు స్పష్టత వచ్చింది.కేంద్రం 2029 ఎన్నికల నుంచే మహిళా రిజర్వేషన్లతో పాటుగా నియోజకవర్గాల పునర్విభజన అమలు చేసే విధంగా కేంద్రం కసరత్తు చేస్తోంది. 2029 లోనే ఈ కొత్త నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగేలా ప్లాన్ చేస్తున్నారు. కాగా,మహిళా బిల్లుకు మద్దతు ఇస్తున్న సీఎం రేవంత్..కాంగ్రెస్ పార్టీ డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తోంది. కేంద్రం ప్రతిపాదించిన డీలిమేటషన్ తో తెలంగాణలో ప్రస్తుతం ఉన్న17 లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య 26కి చేరనుంది. కాగా 2011 జనాభా లెక్కల మేరకు నియోజకవర్గాల పెంపు జరగనుండటంతో, కొత్త నియోజకవర్గాల పైన స్పష్టత వచ్చింది. ఈ లెక్క ప్రకారం రంగారెడ్డి ఉమ్మడి జిల్లా 52,96,741 జనాభాతో రాష్ట్రంలో మొదటిస్థానంలో, ప్రస్తుతం మల్కాజిగిరి, చేవెళ్ల, భువనగిరి, సికింద్రాబాద్ లోకసభ నియోజకవర్గాలు పరిధిలో విస్తరించి ఉంది. వీటి పరిధులన్నీ పూర్తిగా మారిపోనున్నాయి. అదే విధంగా రాష్ట్రంలో హైదరాబాద్, మల్కాజ్ గిరి, సికింద్రాబాద్, భువనగిరి నియోజకవర్గాల పరిధిలో జనాభా అధికంగా ఉన్నారు. కాగా, దీనిని దృష్టిలో ఉంచుకుని వీటిని విభజించి కొత్తగా నాలుగు లోక్ సభ స్థానాలుగా పెంచే అవకాశం కనిపిస్తోంది. మల్కాజ్ గిరి దేశంలోనే అధికంగా ఓటర్లు ఉన్న నియోజకవర్గం కావటంతో ఇది రెండు స్థానాలుగా మారనుంది.డీలిమిటేషన్ తో మారనున్న రాజకీయ ముఖచిత్రం:ఇక, ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలు వేరుచేసి కొత్తగా మరో రెండు స్థానాలు ఏర్పాటు కానున్నాయి. అదే విధంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో కొత్తగా మరొక స్థానం ఏర్పాటు కానుంది. ఇక, మహబూబ్ నగర్-నాగర్ కర్నూలు ను విభజించి మరో స్థానం ఏర్పాటు చేసే విధంగా కసరత్తు జరుగుతోంది. వరంగల్-ఖమ్మం-నల్గొండ జిల్లాల పరిధిలో మరో రెండు స్థానాలు రానున్నాయి. ఇక మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందనుండటంతో రాష్ట్రంలో మహిళల కు 2029 ఎన్నికల నుంచి 9 స్థానాలు కేటాయించనున్నారు. అదే విధంగా అసెంబ్లీ స్థానాల్లోనూ మహిళలకు 55 స్థానాలు ఇవ్వాల్సి ఉంటుంది. పార్లమెంట్ లో బిల్లు ఆమోదం తరువాత కేంద్రం డీ లిమిటేషన్ కమిటీ ఏర్పాటు చేయనుంది.

## పూజల పేరిట రూ.10 లక్షల మోసం

### ప్రధానోపాధ్యాయుడు రిమాండ్‌కు

మహబూబాబాద్:మహబూబాబాద్ జిల్లాలో పూజల పేరుతో డబ్బులు తీసుకుని మోసం చేసిన కేసులో ఒక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని పోలీసులు రిమాండ్‌కు తరలించిన ఘటన వెలుగులోకి వచ్చింది. స్టేషన్ గుండ్రాతి మడుగు కు చెందిన జాడ్పోడ్ ప్రతాప్, రాజోలు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ ఈ మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి.2025 సంవత్సరంలో తునగర్ నాగేశ్వరరావు అనే వ్యక్తి వద్ద పూజలు నిర్వహిస్తానని చెప్పి రూ.10 లక్షలు తీసుకున్నట్లు తెలుస్తోంది. అనంతరం ఆ మొత్తాన్ని విరాళంగా ప్రకటిస్తే మరిన్ని విరాళాలు వస్తాయని నమ్మబలికి ఒప్పందం కుదుర్చుకుని మోసం చేసినట్లు బాధితుడు ఆరోపిస్తున్నాడు.తరువాత ఆ డబ్బులతో ఖమ్మం పట్టణంలో ఒక ఫ్లాట్ కొనుగోలు చేసినట్లు కూడా ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇదే విధంగా పూజల పేరిట మరికొంతమందిని మోసం చేసినట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది.ఈ వ్యవహారంపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం కురవి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్టు సమాచారం.

## తల్లిని తిడుతున్నాడని తమ్ముడి హత్య

హైదరాబాద్,చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సొంత తమ్ముడు షాప్దాన్ హుస్సేన్ ను అన్న హాషిం హుస్సేన్ హత్య చేసాడు. బుధవారం ఉదయం 5 నుంచి 6 గంటల మధ్యలో అజంపుర ముస్లిం మెటర్నటీ హాస్పిటల్ బ్యాక్ సైడ్ చోటు చేసుకుంది మృతుడు నిత్యం తాగి వచ్చి తల్లిని తిట్టేవాడు. ఈ క్రమంలో విసుగు చెంది అన్న హత్య చేసినట్లు తెలుస్తోంది. చాదర్ ఘాట్ ఉస్మాన్ పురా లో నివసముండే అన్నదమ్ములు కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నాడు. చాదర్ ఘట్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు


# తాటి ముంజలు తింటే భలే ఆరోగ్య ప్రయోజనాలు.. అసలే వదిలిపెట్టరు!



సమ్మర్ సీజన్లో దొరికే తాటి ముంజల వలన బోలెడు ఉపయోగాలు ఉంటాయి. తాటి ముంజలు చూడటానికి జెల్లీలా, మృదువుగా ఉంటాయి. ఏప్రిల్ నెల నుండి మొదలుకొని మే నెల చివరి వరకు తాటి ముంజలు మనకు పుష్కలంగా దొరుకుతాయి . ఎలాంటి కల్తీలేని పకృతి వరప్రసాదాయిని ఏదైనా ఉంది అంటే అది తాటి ముంజలే. తాటి ముంజలు తినడం వలన మీ కడుపు త్వరగా చల్లబడుతుందితాటి ముంజలలో మన శరీరానికి కావాల్సిన బోలెడు పోషకాలు ఉంటాయి. ఎండాకాలంలో చెమటతో త్వరగా డిహైడ్రేషన్ అయ్యేవారికి తాటి ముంజలు శరీరం హైడ్రేట్ అయ్యేలా చేస్తాయి. వర్క్ రీత్యా ఎక్కువగా బయట గడిపేవారు రోజుకు బాడీకి సరిపోయేంత మంచి నీరు తాగకపోవడం వలన కిడ్నీలలో రాళ్ళు ఏర్పడతాయి. ఈ సమస్య ఉన్నవాళ్ళకు కూడా తాటి ముంజలు దివ్యౌషధం. తాటి ముంజలతో బరువుకు చెక్కడుపులో మంట, మూత్ర విసర్జన సమయంలో పొత్తికడుపులో భరించలేని నొప్పితో బాద పడేవారు క్రమం తప్పకుండా ఒక పదిహేను రోజులు పాటు లేత ముంజలను తినాలి. ఇక తాటి ముంజలలో శరీరానికి కావాల్సిన ఏ, బీ, సి విటమిన్లు, ఐరన్, జింక్, ఫాస్పరస్, పొటాషియంవంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. తాటి ముంజలు మన శరీర బరువు తగ్గటానికి ఎంతగానో దోహదం చేస్తాయి.తాటి ముంజలతో శరీరానికి శక్తితాటి ముంజలు కాలేయ సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి. ఈ ముంజలలో అధిక మొత్తంలో ఉండే పొటాషియం మన శరీరంలో ఉండే విష పదార్థాలను తొలగిస్తుంది. తాటి ముంజలు మన శరీరానికి కావాల్సిన శక్తిని ఇచ్చి అలసటను తగ్గిస్తాయి. ఇక ఎండాకాలంలో చాలా వేడి చేసి ఇబ్బంది పడే వారు తాటి ముంజలను తింటే శరీరం చల్లబడుతుంది. శరీరానికి చలువ చేకూర్చే తాటి ముంజలను ఐస్ యాపిల్ అని కూడా పిలుస్తారు.తాటికల్లు ఆరోగ్య అద్భుతాలు తక్కువేం కాదు.. కానీ ఇది గుర్తు పెట్టుకోండి!తాటి ముంజలు సమ్మర్ లో చాలా అవసరంతాటి ముంజలలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. శరీరానికి మేలు చేసే పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వేసవి కాలంలో మన శరీరం నుండి చెమట బయటకు పోతుంది. శరీరంలోని పోషకాలు చెమట రూపంలో బయటకు పోతాయి. వాటిని భర్తీ చేయటానికి తాటి ముంజలు ఎంతో అవసరం.

# రోజంతా ఏసీలో ఉంటున్నారా? అయితే ఈ జబ్బులకు మీరే బాధ్యులు!

ఎండాకాలం వచ్చేసింది. బయట తీవ్రమైన ఎండలు దాటికి బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్న వారు ఏసీ గదులకు పరిమితం అవుతున్నారు అయితే ఎక్కువగా ఏసిన వినియోగిస్తే అనారోగ్యాల బారిన పడటం ఖాయం అనే విషయాన్ని ఒకరు కచ్చితంగా తెలుసుకోవాలి. అసలు ఎక్కువగా ఏసీ ని ఉపయోగిస్తే వచ్చే దుష్ప్రభావాలు ఏమిటి? మన ఆరోగ్యం ఏవిధంగా పాడవుతుంది అనే విషయాలను ప్రస్తుతం తెలుసుకుందాం ఏసీలో ఉంటే ఈ అనారోగ్యాలు ప్రస్తుతం ఎండలు దంచికొడుతుండటంతో ప్రజలు ఉక్కపోతకు ఉక్కిరిబిక్కిరి అవుతునా న్నరు. వారం రోజులనుండి వాతావరణంలో చోటుచేసుకుంటున్న పెనుమార్పులు కారణంగా 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు దాటటంతో ఒకసారిగా వాతావరణం హీటెక్కిపోతుంది. ఈ వాతావరణానికి తట్టుకోలేక ఏసీ గదుల్లోనే ఎక్కువగా గడుపుతున్నారు అలా రోజంతా ఏసీ గదుల్లో ఉండటం వలన ఆరోగ్య సమస్యలు అధికవవుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. శ్వాస సంబంధిత వ్యాధులున్న వారికి , అస్తమా ,ఊబకాయం ఉన్నవారికి ఆరోగ్యం మరింతగా క్షీణిస్తుంది. ఎక్కువసేపు ఏసీ గదుల్లో ఉంటే నరాల బలహీనత ప్రతి మనిషి శరీరంలో మినిమం 20 డిగ్రీల వేడి వుంటుంది. సహజంగా వాతావరణంలో 20 డిగ్రీల నుండి 25 డిగ్రీలు ఉష్ణోగ్రత ఉంటే మనం తట్టుకోగలము .. అంటే మన శరీరానికి 20 డిగ్రీల ఉష్ణోగ్రతలు అవసరం అలా కాకుండా గదిలో ఎక్కువగా లేదా సాధారణంగా ఏసీ వేసుకొని నిద్రపోతే బాడీ ఎక్కువగా చల్లగా మారి కాళ్ల,చేతులు తిమ్మిర్లుగా మారే ఛాన్స్ ఉంటుంది. ఏసీలో ఎక్కువ ఉంటే తలనొప్పి ఎక్కువగా ఏసీ గదుల్లో ఉండటం వలన శరీరంలోని కండరాల పనితీరు తగ్గుతుంది. నరాలలో రక్త ప్రసరణ మందగిస్తుంది. కాబట్టి నరాలు బలహీనంగా మారుతాయి.. సాధారణంగా ఆరుబయట



చలి గాలిలో తిరిగే వారికి రానటువంటి జబ్బులు ఏసీ గాలితో వెంటనే వచ్చేస్తాయి. తల తిప్పడం మొదలుకొని ,వాంతులు చేసుకునే వరకు వారిపై ఏసీ ప్రభావం చూపుతుంది . చాలా మందిలో తలనొప్పి మొదలౌతుంది. ఏసీ ఎక్కువ వాడితే శరీరం డీ హైడ్రేషన్ కొంతమందిలో ఏసీ ని ఎక్కువగా ఉపయోగించడం వల్ల శరీరం డీహైడ్రేషన్ కు గురవుతుంది. చర్మం పొడి పొడటం, చర్మం దురదగా మారడం వంటివి చోటు చేసుకుంటాయి. ఎక్కువసేపు ఏసీలో ఉంటే ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది. అంతేకాదు ఏసీ గాలి వల్ల మెదడు కణాలు బలహీనపడి మెదడు సామర్థ్యం, పనితీరు దెబ్బతింటుంది. కీళ్ళ నొప్పులు, కళ్ళపైన ఏసీ ప్రభావం ఇక కీళ్ల నొప్పులు వంటి సమస్యలతో బాధపడేవారు ఏసీలో ఉండడం వల్ల బాడీ పెయిన్స్ తో పాటు కీళ్లనొప్పులు బాధిస్తాయి. ఏసీలో ఉంటే కీళ్ళ నొప్పుల సమస్య మరింత పెరుగుతుంది. ఏసీలో ఉండడం వల్ల కళ్ళు కూడా ప్రభావితమవుతాయి. కళ్ళు పొడిబారి ఇబ్బందికి గురవుతాయి. కనుక ఎండాకాలంలో ఏసీ వినియోగం ఎక్కువ మంచిది కాదు.

# పుట్టిన నెలను బట్టి మీకీ వ్యాధులు వచ్చే ఛాన్స్.. జాగ్రత్త!

పుట్టిన నెలలను బట్టి మనకు వచ్చే వ్యాధులు కూడా ఆధారపడి ఉంటాయి. ఏ నెలలో పుట్టిన వారు ఎటువంటి వ్యాధుల బారిన పడతారు అనేది ఒక అధ్యయనంలో వెల్లడయింది. జనవరి నుంచి డిసెంబర్ వరకు ఉన్న మొత్తం 12 నెలల్లో ఒక్కొక్క నెలకు ఒక్కొక్క ప్రాధాన్యత ఉంటుంది. ఇక ఈ నెలలలో పుట్టిన వారికి ఎటువంటి సమస్యలు వస్తాయి అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. జనవరి, ఫిబ్రవరి మార్చి నెలల్లో పుడితే వచ్చే వ్యాధులివే జనవరి మాసంలో పుట్టిన వారికి వెన్నునొప్పి, మైగ్రేన్, మలబద్ధకం, అల్సర్స్, గుండెపోటు, స్త్రీలకు మెనోపాజ్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఫిబ్రవరి మాసంలో పుట్టిన వారికి గుండె జబ్బులు, ఆర్థరైటిస్, రక్తంలో గడ్డలు ఏర్పడడం, థైరాయిడ్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది, మార్చి నెలలో పుట్టిన వారికి గుండె జబ్బులు, ఆస్తమా, రుమటాయిడ్ ఆర్థరైటిస్, కంటి శుక్లాలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఏప్రిల్, మే, జూన్ లలో పుడితే వచ్చే రోగాలివే ఏప్రిల్ మాసంలో పుట్టిన వారికి థైరాయిడ్, ఆస్టియోపోరోసిస్, ట్యూమర్లు, బ్రాంకైటిస్, ఆస్తమా వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది .మే నెలలో పుట్టిన వారికి ఆస్తమా, డయాబెటిస్, అలర్జీలు, మలబద్దకం, డిప్రెషన్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. జూన్ నెలలో పుట్టిన వారికి కంటి శుక్లాలు, గుండె జబ్బులు, బ్రాంకైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. జులై, ఆగస్ట్, సెప్టెంబర్ లో పుట్టినవారికి ఈ వ్యాధులకు అవకాశం జులై నెలలో పుట్టిన వారికి మెడనొప్పి, ఆర్థరైటిస్, ఆస్తమా, ట్యూమర్లు సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఆగస్ట్ నెలలో పుట్టిన వారికి ఆస్తమా, థైరాయిడ్, పెద్ద ట్యూమర్ల వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. సెప్టెంబర్ నెలలో పుట్టిన వారికి మానసిక సమస్యలు, గుండె సమస్యలు, రక్తహీనత వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.


# ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయా? ఇంకెన్ని సమస్యలు వస్తాయో తెలుసా?



ఖర్జూరం.. తీయటి రుచికి, మెత్తటి స్పర్శకు మారుపేరు. ఎడారి ప్రాంతపు బంగారంగా పిలువబడే ఈ ఫలం ఎన్నో పోషక విలువలతో నిండి ఉంటుంది. తక్షణ శక్తిని అందించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రక్తహీనతను తగ్గించడంలో ఖర్జూరం ఎంతో ఉపయోగపడుతుంది. అందుకే చాలామంది ఖర్జూరాన్ని తమ ఆహారంలో భాగంగా చేసుకుంటారు. అయితే, కొన్ని ప్రత్యేక ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా పరిమితంగా తీసుకోవడం మంచిది. లేదంటే కొన్ని ప్రతికూల ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఎవరు ఆ ఖర్జూరం తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.. రక్తంలో చక్కెర స్థాయిల పెంపు: ఖర్జూరంలో సహజ చక్కెరలు (ఫ్రక్టోజ్, గ్లూకోజ్) అధికంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఇది వారి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఒకవేళ తినాలనిపిస్తే, వైద్యుల సలహా మేరకు చాలా తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. వారి డైట్‌లో భాగంగా ఇతర ఆహారాలను బ్యాలెన్స్ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఊబకాయంతో బాధపడుతున్నవారు: ఖర్జూరంలో కేలరీలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఒక సాధారణ సైజు ఖర్జూరంలో సుమారు 20–25 కేలరీలు ఉంటాయి. అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్నవారు ఎక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల వారి బరువు మరింత పెరిగే అవకాశం ఉంది. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా చాలా తక్కువ మొత్తంలో తీసుకోవడం ఉత్తమం. ఒకవేళ తీసుకోవాలనుకుంటే, వారి రోజువారీ కేలరీల లెక్కల్లో దాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. మూత్రపిండాల సమస్యలు పెంపు. ఖర్జూరంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన వ్యక్తులకు ఇది మంచిదే అయినప్పటికీ, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు లేదా హైపర్‌కలేమియాతో బాధపడుతున్నవారు ఎక్కువ పొటాషియం తీసుకోవడం ప్రమాదకరం. వారి శరీరంలోని మూత్రపిండాలు అదనపు పొటాషియంను సమర్థవంతంగా తొలగించలేవు. దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, ఇలాంటి సమస్యలు ఉన్నవారు ఖర్జూరం తినే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి. జీర్ణ సంబంధిత సమస్యలు కొంతమందికి ఖర్జూరం తిన్న తర్వాత కడుపు ఉబ్బరం, గ్యాస్ లేదా ఇతర జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తవచ్చు. ఖర్జూరంలోని అధిక ఫైబర్ కంటెంట్ మరియు కొన్ని సహజ చక్కెరలు కొందరికి సరిపడకపోవచ్చు. ముఖ్యంగా ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ (ఎఐా) వంటి సమస్యలు ఉన్నవారు ఖర్జూరం తీసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఒకవేళ ఖర్జూరం తిన్న తర్వాత అసౌకర్యంగా అనిపిస్తే, దానిని పూర్తిగా మానేయడం మంచిది. ఇలా ట్రై చేయండి!! సార్బిటాల్ అలర్జీ: ఖర్జూరంలో సార్బిటాల్ అనే ఒక రకమైన చక్కెర ఆల్కహాల్ ఉంటుంది. కొంతమందికి ఈ సార్బిటాల్ పడకపోవచ్చు లేదా దాని వల్ల అలర్జీ వచ్చే అవకాశం ఉంది. అలాంటివారు ఖర్జూరం తింటే కడుపు నొప్పి, విరేచనాలు లేదా ఇతర అలర్జిక్ రియాక్షన్స్ ఎదుర్కొనే అవకాశం ఉంది. సార్బిటాల్ అలర్జీ ఉన్నట్టు తెలిసినవారు ఖర్జూరానికి దూరంగా ఉండాలి. ఖర్జూరం ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పండు అయినప్పటికీ, ఈ ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు దానిని తినే ముందు ఒకసారి ఆలోచించడం లేదా వైద్యుడి సలహా తీసుకోవడం చాలా ముఖ్యం. మీ శరీరం యొక్క అవసరాలను మీ ఆరోగ్య పరిస్థితిని అర్థం చేసుకుని సరైన ఆహారం తీసుకోవడం ద్వారా మీరు ఆరోగ్యంగా ఉండగలరు. ఏదైనా ఆహారాన్ని తీసుకునే ముందు మీ ఆరోగ్య నిపుణుడిని సంప్రదించడం ఎల్లప్పుడూ మంచిది.

# రక్తపోటు, గుండె జబ్బులను తగ్గిండమే కాదు.. కొలెస్ట్రాల్‌ను కరిగించే బేబీ గ్రీన్స్ ! ఇలా ట్రై చేయండి!!

ఆరోగ్యకరమైన జీవితం కోసం చూస్తున్నారా? మీ ఆహారంలో పోషకాలను పెంచడానికి ఒక సులభమైన రుచికరమైన మార్గం కోసం చూస్తున్నారా? మైక్రోగ్రీన్స్ కంటే ఎక్కువ చూడకండి! ఈ చిన్న మొక్కలు పోషకాలతో నిండి ఉన్నాయి . మీ ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. మైక్రోగ్రీన్స్ అంటే ఏమిటి? మైక్రోగ్రీన్స్ అంటే కూరగాయలు , మూలికల యొక్క చిన్న, లేత మొక్కలు, ఇవి విత్తనాలు మొలకెత్తిన తర్వాత 7–14 రోజులలోపు కోస్తారు. అవి మొలకలు , బేబీ గ్రీన్స్ మధ్య వస్తాయి. వాటి పూర్తి పరిపక్వ ప్రతిరూపాల కంటే చాలా ఎక్కువ పోషకాలను కలిగి ఉంటాయి. మైక్రోగ్రీన్స్ వివిధ రకాల రంగులు, రుచులు , అల్లికలలో వస్తాయి, మీ భోజనానికి , స్నాక్స్‌కు ఒక ఉత్తేజకరమైన , పోషకమైన అదనంగా వాటిని తయారు చేస్తాయి. మైక్రోగ్రీన్స్ యొక్క పోషక ప్రొఫైల్: ఈ చిన్న మొక్కలు పోషక శక్తి కేంద్రాలుగా పరిగణించబడటానికి ఒక కారణం ఉంది. మైక్రోగ్రీన్స్ విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు , ఇతర ప్రయోజనకరమైన మొక్కల సమ్మేళనాల యొక్క అద్భుతమైన మూలం. వాస్తవానికి, కొన్ని అధ్యయనాలు మైక్రోగ్రీన్స్ వాటి పరిపక్వ ప్రతిరూపాల కంటే 40 రెట్లు ఎక్కువ పోషకాలను కలిగి ఉంటాయని సూచిస్తున్నాయి! మైక్రోగ్రీన్స్‌లో సాధారణంగా కనిపించే కొన్ని ముఖ్యమైన పోషకాలు దాగి ఉంటాయి. దీనిలో విటమిన్ సి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి , యాంటీఆక్సిడెంట్‌గా పనిచేయడానికి సహాయపడతాయి. ఈ బేబే గ్రీన్స్‌లో విటమిన్ కె రక్తం గడ్డకట్టడానికి, ఎముకల ఆరోగ్యానికి తోడ్పడతాయి. వీటిల్లో దాగిన విటమిన్ ఇ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, కణాలను నష్టం నుండి రక్షించడానికి సహాయపడుతుంది. ఖనీలివతీవట ఃఎ అంతే కాకాకుండా వీటిల్లో బీటా–కెరోటిన్ ఉంటుంది. ఇది విటమిన్ ఎ గా మార్చబడుతుంది, ఇది కంటి చూపు, రోగనిరోధక వ్యవస్థ , కణాల పెరుగుదలకు అవసరం. ఈ మైక్రోగ్రీన్స్ లో ఫోలేట్ కణాల పెరుగుదల , అభివృద్ధికి అవసరం, గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా ముఖ్యమైనది. దీనిలోని పొటాషియం, మెగ్నీషియం, ఇనుము, జింక్ మరియు రాగి వంటివి, శరీరంలోని అనేక విధులకు అవసరం. ఆరోగ్య ప్రయోజనాలు: మైక్రోగ్రీన్స్ యొక్క సమృద్ధిగా ఉన్న పోషక ప్రొఫైల్ వాటికి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. విటమిన్ సి, ఇతర యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వలన, మైక్రోగ్రీన్స్ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి మరియు ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడానికి సహాయపడతాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి: మైక్రోగ్రీన్స్ రక్తపోటును తగ్గించడానికి, కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడానికి , గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడే సమ్మేళనాలను కలిగి ఉంటాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి: మైక్రోగ్రీన్స్‌లో ఫైబర్ ఉంటుంది, ఇది ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను ప్రోత్సహించడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి, ప్రేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడుతాయి: బీటా–కెరోటిన్, లుటీన్ వంటి యాంటీఆక్సిడెంట్లు మైక్రోగ్రీన్స్‌లో పుష్కలంగా ఉన్నాయి, ఇవి వయస్సు–సంబంధిత మచ్చల క్షీణత , కంటిశుక్లం వంటి కంటి వ్యాధుల నుండి రక్షించడానికి సహాయపడతాయి. బరువు నిర్వహణకు సహాయపడతాయి: మైక్రోగ్రీన్స్ తక్కువ కేలరీలు , అధిక ఫైబర్ కలిగి ఉంటాయి, కాబట్టి అవి బరువు నిర్వహణకు సహాయపడతాయి. అవి మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచడంలో సహాయపడతాయి , అతిగా తినకుండా నిరోధిస్తాయి. యాంటీఆక్సిడెంట్ రక్షణను అందిస్తాయి: మైక్రోగ్రీన్స్ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉన్నాయి, ఇవి కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షించడానికి



సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ క్యాన్సర్ , గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధులకు కారణమవుతాయి. శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి: కొన్ని మైక్రోగ్రీన్స్ శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి, ఇది శరీరంలో మంటను తగ్గించడానికి, కీళ్లనొప్పులు మరియు తాపజనక ప్రేగు వ్యాధి వంటి పరిస్థితుల నుండి ఉపశమనం పొందడానికి సహాయపడుతుంది. మైక్రోగ్రీన్స్‌ను ఎలా ఉపయోగించాలి? మీ ఆహారంలో మైక్రోగ్రీన్స్‌ను చేర్చడం చాలా సులభం! వాటిని వివిధ రకాలుగా ఆనందించవచ్చు. మీ సలాడ్‌లకు పోషణ, రుచి యొక్క పేలుడు కోసం మైక్రోగ్రీన్స్‌ను జోడించండి. శాండ్‌విచ్‌లు, ర్యాప్‌లకు క్రంచ్ , పోషణ కోసం మైక్రోగ్రీన్స్‌ను జోడించండి. సూప్‌లు , స్మూతీలకు పోషకాలను పెంచడానికి మైక్రోగ్రీన్స్‌ను కలపండి. మీ వంటకాలకు రంగు, పోషణ కోసం మైక్రోగ్రీన్స్‌ను గార్నిష్‌గా ఉపయోగించండి. మైక్రోగ్రీన్స్‌ను నేరుగా ఒక ఆరోగ్యకరమైన , సంతృప్తికరమైన స్నాక్‌గా ఆస్వాదించండి. మీ స్వంత మైక్రోగ్రీన్స్‌ను పెంచుకోండి: మైక్రోగ్రీన్స్‌ను పెంచడం చాలా సులభం , సరదాగా ఉంటుంది. ఇది మీ స్వంత తాజా, పోషకమైన ఆహారాన్ని కలిగి ఉండటానికి ఒక గొప్ప మార్గం. మీరు విత్తనాలు, మొలకెత్తే ట్రే, కొన్ని ప్రాథమిక సరఫరాలతో ఇంట్లోనే మైక్రోగ్రీన్స్‌ను పెంచుకోవచ్చు. మైక్రోగ్రీన్స్ చిన్నవి కావచ్చు, కానీ అవి పోషకాలు , ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉన్నాయి. మీ ఆహారంలో వీటిని చేర్చడం అనేది మీ ఆరోగ్యాన్ని పెంచడానికి , అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి ఒక సులభమైన , రుచికరమైన మార్గం. కాబట్టి, ముందుకు సాగండి , మైక్రోగ్రీన్స్‌ను ప్రయత్నించండి.

ఇయ్యాల తెలంగాణ



# రాజ్యసభకు ఊహించని పేర్లు

విజయవాడ, ఏప్రిల్ 15 ఏపీలో రాజ్యసభ ఎన్నికల సందడి ప్రారంభం అయింది. ఏపీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నలుగురు రాజ్యసభ సభ్యులు జూన్ 21న పదవీ విరమణ చేయనున్నారు. అందుకే ఇప్పుడు ఎన్నికల కమిషన్ వారి స్థానంలో కొత్త వారి ఎన్నికల కోసం నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధపడింది. కూటమికి ఏకపక్షంగా బలం ఉండడంతో.. వారి ఖాతాలోనే ఈ నాలుగు రాజ్యసభ స్థానాలు పడనున్నాయి. అయితే ఆశావహులు చాలామంది ఉన్నారు. కానీ 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అభ్యర్థుల ఎంపిక కు శ్రీకారం చుట్టింది కూటమి. అయితే అన్ని పార్టీల్లోనూ ఆశావహులు ఎక్కువగా ఉన్నారు. కానీ ఈసారి కొత్త వారికి ఛాన్స్ ఇస్తారని ప్రచారం నడుస్తోంది. అదే సమయంలో సీనియర్లు సైతం పదవులు ఆశిస్తున్నారు. ఏపీకి చెందిన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ నత్వాని, సానా సతీష్ పదవి విరమణ చేయనున్నారు. అయితే ఇందులో సతీష్ టీడీపీకి చెందిన నేత. ఏడాది కిందట ఆయన రాజ్యసభకు ప్రమోట్ అయ్యారు. అప్పట్లోనే మరోసారి రెన్యువల్ ఇస్తామని టిడిపి నాయకత్వం హామీ ఇచ్చింది. అయితే ఇప్పుడు టిడిపికి రెండు.. జనసేన, బిజెపికి చెరో ఒక రాజ్యసభ పదవి ఇస్తామన్న ఒప్పందం పూర్తయినట్లు తెలుస్తోంది. ఈ లెక్కన టిడిపికి రెండు పదవులు దక్కనున్నాయి. అందులో ఒక్కటి సానా సతీష్ కు ఖరారు అయింది. మిగతా పదవి కోసం పార్టీలో చాలామంది ఆశావహులు ఉన్నారు. అనూహ్యంగా భారత్ బయోటెక్ అధిపతి ఎల్లా కృష్ణా పేరు వినిపిస్తోంది. మరోవైపు గల్లా జయదేవ్ సైతం రేసులో ఉన్నారు. యనమల రామకృష్ణుడు తో పాటు వర్ల రామయ్య పేరు కూడా వినిపిస్తోంది. జూనియర్ల కోటాలో చింతకాయల విజయ్ సైతం రాజ్యసభ పదవి ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. జనసేనకు సంబంధించి అనేక పేర్లు తెరపైకి వస్తున్నాయి. అయితే ఆది నుంచి ప్రముఖంగా వినిపించిన పేరు లింగమనేని రమేష్. ప్రముఖ పారిశ్రామిక వ్యాప్తంగా ఉన్న ఆయన 2024 ఎన్నికల్లో జనసేనకు అన్ని విధాలుగా అండగా నిలిచారు. పైగా సీఎం చంద్రబాబుకు సన్నిహితుడు కూడా. అయితే మరోవైపు అల్లు అరవింద్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. కానీ మొగ్గు మాత్రం లింగమనేని రమేష్ వైపు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే పవన్ కళ్యాణ్ ఇష్టం పై ఆధారపడి ఉంటుంది. తొలి రాజ్యసభ పదవి జనసేనకు. అందుకే పవన్ కళ్యాణ్ ఆచితూచి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. భారతీయ జనతా పార్టీ ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందా అనే చర్చ నడుస్తోంది. అయితే రాష్ట్రం నుంచి ఆ పార్టీలో ఆశావహులు చాలామంది ఉన్నారు. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపించింది. అయితే ఏపీ నుంచి తమిళనాడు రాష్ట్రానికి చెందిన నేత అన్నామలైను రాజ్యసభకు పంపిస్తారన్న ప్రచారం ఉంది. ప్రస్తుత తమిళనాడు ఎన్నికల్లో అన్నామలై పోటీ చేయడం లేదు. అందుకే ఏపీ నుంచి రాజ్యసభ పదవి ఇచ్చి ఆయనను క్యాబినెట్ లోకి తీసుకుంటారన్న టాక్ నడుస్తోంది. మరోవైపు పారిశ్రామిక కోటాలో పరిమళ్ నత్వానికి మరో ఛాన్స్ ఉంటుందన్న ప్రచారం కూడా ఉంది. మరి ఎలాంటి నిర్ణయాలు ఉండబోతున్నాయో చూడాలి.

# డీలిమిటేషన్ లెక్క ఇదేనా

విజయవాడ, ఏప్రిల్ 15, నియోజకవర్గాల పునర్విభజన దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ఏప్రిల్ 16న డీలిమిటేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. బిల్లులో చేసిన ప్రతిపాదన ప్రకారం దేశవ్యాప్తంగా ఎంపీ సంఖ్య 850కి పెరగనుంది. లోక్‌సభ సీట్లతో పాటుగా రాష్ట్రాలలో ఎమ్మెల్యేల సీట్లు కూడా పెరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీలో ఎన్ని అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలు పెరుగుతాయనేదీ ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన అంశం మరోసారి తెరపైకి వచ్చింది. మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 16వ తేదీన పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుండటంతో ఈ అంశం ఇప్పుడు మరోసారి చర్చనీయాంశమైంది. నియోజకవర్గాల పునర్విభజన బిల్లులో చేసిన ప్రతిపాదనల ప్రకారం.. రాష్ట్రాలలో లోక్‌సభ స్థానాలను 815 వరకు పెరగనున్నాయి. కేంద్ర పాలిత ప్రాంతాల్లోని లోక్‌సభ స్థానాల సంఖ్య 35 వరకు పెరిగే అవకాశం ఉంది. దీంతో లోక్‌సభ స్థానాలు 543 నుంచి 850 వరకూ పెరగొచ్చని సమాచారం. ఇదే సమయంలో ఎంపీ సీట్లతో పాటుగా రాష్ట్రాలలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎమ్మెల్యే సీట్లు ఎంతకు పెరగవచ్చునేదీ ఆసక్తికరంగా మారింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సామర్థ్యం ప్రస్తుతం 175గా ఉంది. అయితే నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఏపీలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య 175 నుంచి 263కు పెరుగుతుందని అంచనా. ప్రస్తుతం ఉన్న స్థానాలకు 88 సీట్లు అదనంగా పెరగవచ్చని తెలుస్తోంది. అలాగే మొత్తం శాసనసభ స్థానాలలో 87 సీట్లు మహిళలకు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. లోక్‌సభ స్థానాల విషయానికి వస్తే ఏపీలో ప్రస్తుతం ఉన్న లోక్‌సభ సీట్ల సంఖ్య 25. డీలిమిటేషన్ తర్వాత ఈ సంఖ్య 37 లేదా 38కి పెరగవచ్చని అంచనా. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తే ఇందులో 12 నుంచి 13 ఎంపీ సీట్లు మహిళలకు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. అలాగే నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఏపీలో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించే స్థానాల సంఖ్య కూడా పెరగనుంది. ప్రస్తుతం ఏపీలో 29 శాసనసభ స్థానాలు ఎస్సీలకు రిజర్వ్ చేశారు. అలాగే ఎస్టీలకు7 శాసనభ స్థానాలు కేటాయించారు. తిరుపతి, చిత్తూరు, బాపట్ల, అమలాపురం లోక్‌సభ స్థానాలను ఎస్సీలకు, అరకు లోక్‌సభ సీటును ఎస్టీలకు రిజర్వు చేశారు. అయితే నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఈ సంఖ్య పెరిగేందుకు అవకాశం ఉంది. అలాగే మంత్రిమండలి సంఖ్య కూడా 26 నుంచి 39కి పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.

## శ్రీహరి అరెస్టును ఖండించిన ఎన్టీఆర్ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షుడు దేవినేని అవినాష్

మాజీ ముఖ్యమంత్రి జగన్ గారి సి.పి.ఆర్.ఒ శ్రీహరి అరెస్టును ఎన్టీఆర్ జిల్లా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయ కక్షసాధింపుల నేపథ్యంలోనే శ్రీహరి పై కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం జరుగుతోందని విమర్శించారు. సోషల్ మీడియా లో పోస్ట్ చేసిన ఫోటోల ఆధారంగా చిత్తూరులో కేసు నమోదు చేసి, నేడు పోలీసులు శ్రీహరిని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ప్రజాస్వామ్యంలో అభిప్రాయాలను వ్యక్తపరచడం ప్రతి ఒక్కరి హక్కు అని, ఆ హక్కును అణచివేయడానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించడం సరైంది కాదని పేర్కొన్నారు. వైస్సార్సీపీ నేతలు, కార్యకర్తలపై ఇలాంటి చర్యలు కొనసాగితే ప్రజలు తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు. ఈ అరెస్టును తక్షణమే వెనక్కి తీసుకొని, శ్రీహరి ని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# సింహాచలం భక్తుల భద్రత కోసం ఏఐ

విశాఖపట్టణం, ఏప్రిల్ 15 సింహాచలం అప్పన్న ఆలయంలో చందనోత్సవానికి ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఏప్రిల్ 20న చందనోత్సవం జరగనుంది. ఈ నేపథ్యంలో హోం మంత్రి అనిత.. ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే భక్తుల భద్రత కోసం తొలిసారిగా ఏఐ వినియోగించనున్నట్లు అనిత తెలిపారు. సీసీటీవీ కెమెరాల ద్వారా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. సింహాచలం చందనోత్సవానికి ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. సింహాచలం అప్పన్న ఆలయంలో ఏప్రిల్ 20వ తేదీన చందనోత్సవం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే అప్పన్న నిజరూప దర్శనం టికెట్ల విక్రయాలు ప్రారంభమయ్యాయి. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతులలో భక్తులకు నిజరూప దర్శనం టికెట్లు జారీ చేస్తున్నారు. చందనోత్సవానికి ఈ ఏడాది సుమారుగా రెండు లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో భక్తుల రద్దీకి అనుగుణంగా చర్యలు చేపడుతున్నారు. భక్తుల భద్రత కోసం సింహాచలం ఆలయంలో తొలిసారిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించాలని అధికారులు నిర్ణయించారు. మరోవైపు సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి చందనోత్సవం సందర్భంగా సింహగిరిపై భక్తుల కోసం చేపట్టిన ఏర్పాట్లను ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత సోమవారం పరిశీలించారు. ఈ ఏడాది సుమారు 2 లక్షల మంది భక్తులు స్వామివారి నిజరూప దర్శనం కోసం వస్తారని అంచనా వేస్తున్న నేపథ్యంలో.. సామాన్య భక్తుల దర్శనానికి పెద్దపీట వేయనున్నట్లు అనిత తెలిపారు. ఆరోజు తెల్లవారుజామున మూడు గంటల నుంచే సింహాచలం ఆలయంలో దర్శనాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. భక్తుల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు తొలిసారిగా ఏఐ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు వంగలపూడి అనిత వెల్లడించారు. అలాగే ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని సింహాచలం కొండపై పది చోట్ల మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని.. నిరంతరాయంగా మజ్జిగ, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి అనిత తెలిపారు. రద్దీ సమయాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి ఆదేశించారు. అత్యవసర సేవల కోసం ఎన్డీఆర్ఎఫ్ , ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ఆలయం వద్ద అందుబాటులో ఉంచాలని సూచించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, స్వామివారి నిజరూప దర్శనం , ప్రశాంతంగా జరిగేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్? హోం మంత్రి వివరించారు. సింహాచలం చందనోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మరోవైపు చందనోత్సవం సందర్భంగా సింహాచలంలో గంధం అరగతీత కార్యక్రమానికి శాస్త్రోక్తంగా శ్రీకారం చుట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద మంత్రాల సాక్షిగా ఈ ప్రక్రియ ప్రారంభించారు. ఆలయ ఆచారం ప్రకారం గంధం అరగతీత కార్యక్రమం మూడు రోజులు కొనసాగుతుంది. గంధం అరగతీత కార్యక్రమాన్ని చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివస్తున్నారు.

# మతమార్పడులకు వ్యతిరేకంగా రఘురాముడి గళం

ఏలూరు, ఏప్రిల్ 15, ఏపీ రాజకీయాల్లో రఘురామకృష్ణం రాజు ప్రత్యేకంగా నిలుస్తున్నారు. గత ఏడేళ్ల పాటు ఆయన పేరు పొలిటికల్ వర్గాల్లో వినిపిస్తూ వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వారా పార్లమెంట్ సభ్యుడయ్యారు. కొద్ది రోజులకే ఆ పార్టీని విభేదించారు. మొన్నటి ఎన్నికలకు ముందు టిడిపిలో చివరి నిమిషంలో చేరి ఉండి శాసనసభ టికెట్ దక్కించుకున్నారు. ఎమ్మెల్యే గా గెలిచి డిప్యూటీ స్పీకర్ అయ్యారు. అయితే మతమార్పిడిల నిరోధం అనే అంశాన్ని తన రాజకీయ అజెండాగా మార్చుకున్నట్టు కనిపిస్తున్నారు. గతంలో ఎంపీగా ఉన్న సమయం నుంచి ఈ విషయంపై గళం ఎత్తారు ఆయన. ఇప్పుడు రాజ్యాంగబద్ధ పదవిలో ఉంటూ క్షేత్రస్థాయిలో హిందూ



ధర్మ రక్షణ, మతమార్పిడుల అడ్డుకట్ట దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన వివాదాస్పదం అవుతున్నారు. తన సొంత నియోజకవర్గంలో శ్రీరామనవమినాడు జరిగిన పరిణామాలు గురించి తెలిసిందే. శ్రీరాముడి విగ్రహానికి పూలమాలలు వేసేందుకు వెళ్తున్న ఆయనపై దాడి జరిగింది. అయితే దీనిని హిందుత్వవాదులు ముక్తకంఠంతో ఖండించారు. రాజకీయ పార్టీలు సైతం స్పందించాయి. ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్ప. అయితే ఈ రామాలయ వివాదాన్ని సీరియస్ గా తీసుకున్న రఘురామకృష్ణంరాజు తన అజెండాను అమలు చేయడం ప్రారంభించారు. రాష్ట్రంలో వ్యవస్థీకృతంగా జరుగుతున్న మతమార్పిడులను రఘురామకృష్ణంరాజు మాఫియాగా అభివర్ణించారు. తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఒక విధంగా చెప్పాలంటే పోరాటం చేయడం ప్రారంభించారు. రాష్ట్రంలో మతమార్పిడులు అనేవి గత కొన్నేళ్లుగా జరుగుతూ వచ్చాయి. పేదరికంతోపాటు అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని సాగుతున్న మార్పిడులపై రఘురామకృష్ణంరాజు గట్టిగానే దృష్టిపెట్టారు. గట్టి హెచ్చరికలు జారీచేశారు. అయితే రఘురామకృష్ణం రాజు రాజకీయ చర్యలను వ్యతిరేకించేవారు ఇప్పుడు ఈ మతమార్పిడిలపై ఆయన చేస్తున్న పోరాటంపై ఏం చేయాలో వారికి పాలు పోవడం లేదు. ఎందుకంటే భారతీయ జనతా పార్టీ విధానం కూడా అదే. పైగా కూటమి పార్టీలో రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నారు రఘురామకృష్ణంరాజు. అయితే ఇప్పుడు ఈ మతమార్పిడులకు వ్యతిరేకంగా ఆయన తీసుకున్న గళం ఏపీలో విస్తరిస్తోంది. ప్రజల్లో ఆలోచన తెచ్చిపెడుతోంది. ఇప్పటివరకు రఘురామకృష్ణం రాజు అంటే రాజకీయ కోణంలో ఆలోచించిన వారే ఉండేవారు. అయితే రఘురామకృష్ణం రాజు పై కొంతమంది పాస్టర్లు బాహటంగానే వ్యాఖ్యానించడం ఆయనకు హిందూ సమాజంలో మద్దతు పెరిగేందుకు దోహద పడిందిమతమార్పిడుల విషయంలో మరింత దూకుడుగా ముందుకు వెళ్లాలని రఘురామకృష్ణంరాజు నిర్ణయం తీసుకున్నారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్ వంటి రాష్ట్రాల తరహాలో ఏపీలో కూడా మతమార్పిడిల నిరోధక చట్టం తీసుకురావాలని డిమాండ్ ను రఘురామకృష్ణం రాజు బలంగా వినిపించడం ప్రారంభించారు. బలవంతంగా మతమార్పిడులను చేయడం, అందుకు ప్రలోభాలకు గురిచేయడం వంటి వాటిపై కఠినమైన చట్టాలను ప్రయోగించాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇప్పటికే కూటమిలో కీలకంగా ఉన్నారు రఘురామకృష్ణంరాజు. పైగా రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నారు. ఆపై కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ విధానం కూడా అదే. మరోవైపు రాష్ట్రంలో హిందూ ఓటు బ్యాంకు ను ఏకీకృతం చేయడంలో రఘురామకృష్ణంరాజు కీలక పాత్ర పోషిస్తున్నట్లు అర్థమవుతోంది. ఇది కూటమికి కలిసి వచ్చే అంశం గాను స్పష్టమవుతుంది. ఎందుకంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై హిందూ వ్యతిరేక ముద్ర ఉంది.

# దువ్వాడ స్థానంలో వాణికే అవకాశం

విజయనగరం, ఏప్రిల్ 15,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దువ్వాడ శ్రీనివాస్ పై వేటు వేసింది. వ్యక్తిగత కుటుంబ వ్యవహార శైలితో పార్టీ ఆయనను దూరం పెట్టింది. అయితే ఆయన తిరిగి వైసీపీకి దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ అవి వర్కౌట్ అయ్యేలా లేవు. ధర్మాన సోదరులతో పాటు దాదాపు వైయస్సార్ కాంగ్రెస్ నాయకులంతా దువ్వాడ శ్రీనివాసుని వ్యతిరేకిస్తున్నారు. సామాజిక వర్గ కోణంలో చూపి తమ్మినేని సీతారాం ద్వారా ప్రయత్నాలు చేశారు దువ్వాడ. కానీ ఆ ప్రయత్నలేవి వర్కౌట్ కాలేదు. దీనికి తోడు దువ్వాడ శ్రీనివాస్ వాణి ఇప్పుడు వైసీపీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. తద్వారా దువ్వాడ శ్రీనివాస్ దూకుడుకు ఆమె బ్రేక్ వేసినట్టు కనిపిస్తున్నారు. జిల్లా పార్టీ పెద్దల ప్రోత్సాహంతోనే ఆమె యాక్టివ్ అయినట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితిని గమనించిన దువ్వాడ శ్రీనివాస్ వైసీపీ పెద్దలపై రగిలిపోతున్నట్లు సమాచారం. దువ్వాడ వాణి రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చారు. ఒక విధంగా వాణి కుటుంబం వల్లే దువ్వాడ శ్రీనివాస్ కు ఆ పేరు వచ్చింది. టెక్కలి ఎంపీపీ తో పాటు జడ్పిటిసి గా కూడా ఉన్నారు వాణి. మొన్నటి ఎన్నికల్లో ఆమెకు ముందుగా టికెట్ ప్రకటించారు జగన్మోహన్ రెడ్డి. కానీ చివరి నిమిషంలో దువ్వాడ శ్రీనివాస్ కు ఇచ్చారు. అయితే ఎన్నికల అనంతరం దువ్వాడ కుటుంబంలో రేగిన వివాదం గురించి అందరికీ తెలిసిందే. అప్పట్లోనే వాణి జగన్మోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. దువ్వాడ శ్రీనివాస్ లాంటి వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరారు. అయితే ఆ నిర్ణయం ఆలస్యంగా తీసుకున్నారు జగన్మోహన్ రెడ్డి. దువ్వాడ శ్రీనివాస్ పై వేటు వేశారు. అయితే తిరిగి పార్టీలోకి దువ్వాడ చేరుతానని ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ధర్మాన సోదరులపై మాత్రం అనుచిత వ్యాఖ్యలు తగ్గించలేదు. ఇటువంటి పరిస్థితుల్లో దువ్వాడ శ్రీనివాస్ కు చెక్ చెప్పేందుకు దువ్వాడ వాణి రంగంలోకి దిగారు. దువ్వాడ శ్రీనివాస్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన క్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతలు వాణికి అప్పగిస్తారని అంత ప్రచారం నడిచింది. కానీ అనూహ్యంగా పేరాడ తిలక్ కు ఇచ్చారు. అయినా సరే దువ్వాడ వాణి జిల్లా వైసీపీ పెద్దలతో మంచి సంబంధాలు నడుపుతూ వచ్చారు. అయితే టెక్కలిలో కింజరాపు అచ్చెనాయుడుకు వ్యతిరేకంగా ఆందోళనలు జరిపారని.. దిష్టిబొమ్మను దహనం చేశారని పోలీసులు పేరాడ తిలక్ ను అరెస్టు చేశారు. ఆ సమయంలో వైసీపీ నేతలు టెక్కలిలో ఆందోళన చేపట్టారు. పోలీస్ స్టేషన్ ఎదుట వాణి బైఠాయించారు కూడా. టెక్కలి వైసీపీలో మరోసారి దువ్వాడ శ్రీనివాస్ కు ఛాన్స్ ఇవ్వకూడదని.. ఆయనను తిరిగి పార్టీలో చేర్చకూడదని.. టెక్కలిలో తిలక్ ను గెలిపిస్తే నామినేటెడ్ పోస్టు వాణికి ఇస్తామన్న ఆఫర్ తోనే ఆమె యాక్టివ్ అయినట్లు తెలుస్తోంది


# పాత, మోతలతో వైసీపీ నేతలు




శ్రీకాకుళం, ఏప్రిల్ 15, సాధారణంగా రాజకీయాల్లో విమర్శలు కామన్. అయితే గతం మాదిరిగా సిద్ధాంతపరంగా పార్టీలో కొనసాగే వారు తక్కువ. కానీ ఒక పార్టీలో కొనసాగాలంటే ప్రత్యర్థి పార్టీ నేతపై తీవ్రస్థాయిలో విమర్శలు చేయాలి. అటువంటి పరిస్థితి నేటి రాజకీయాల్లో కొనసాగుతోంది. అయితే ఇప్పుడు అదే నేతలకు ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. తాజాగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని ఇద్దరు మాజీ మంత్రులు ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. గతంలో వారు కాంగ్రెస్ పార్టీలో కొనసాగినప్పుడు జగన్మోహన్ రెడ్డి పై చాలా కామెంట్లు చేశారు. ఆయన పై వ్యక్తిగత విమర్శలు కూడా చేశారు. ఇప్పుడు ఆ విమర్శలను గుర్తు చేస్తూ టిడిపి కూటమి జగన్మోహన్ రెడ్డిని ఇరకాటంలో పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. అయితే జగన్మోహన్ రెడ్డికి మించి ఓ ఇద్దరు మాజీ మంత్రులు చాలా బాధపడుతున్నారు. వారే బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ సమయంలో జగన్మోహన్ రెడ్డి పై ధర్మాన తో పాటు బొత్స చాలా వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీని విభేదించి వైసీపీ ఏర్పాటు చేసుకున్నారు జగన్. ఆ సమయంలో చాలామంది నేతలు జగన్ వెంట అడుగులు వేశారు. కానీ బొత్స తో పాటు ధర్మాన కాంగ్రెస్ పార్టీలో ఉండిపోయారు. ఎందుకంటే అప్పటికే ధర్మాన కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక మంత్రిగా వ్యవహరిస్తున్నారు. బొత్స సత్యనారాయణ అయితే పార్టీలో టాప్ 5 లో ఉండేవారు. పైగా ఉమ్మడి రాష్ట్రానికి పిసిసి అధ్యక్షుడిగా కూడా ఉండేవారు. అయితే ఈ ఇద్దరు నేతలు జగన్మోహన్ రెడ్డి పై చెయ్యని వ్యాఖ్యలు అంటూ లేవు. ఆయన వ్యాపారాలపై మాట్లాడారు. నేర ప్రవృత్తి పై వ్యాఖ్యలు చేశారు. దాదాపు వైసీపీ ఆవిర్భావం నుంచి 2014 ఎన్నికల వరకు ఈ ఇద్దరు నేతలు చేయని వ్యాఖ్యలు అంటూ లేవు. జగన్మోహన్ రెడ్డి వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు టిడిపి రంగంలోకి దిగింది. మేం చెప్పే కంటే.. వైసీపీలో ఉన్న బొత్స, ధర్మానలు చెప్పినవి ఇవి అంటూ పాత మీడియా క్లిప్పింగులు తీసి మరి చూపిస్తున్నారు టిడిపి నేతలు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పాత క్లిప్పింగులు తీసి వీరి విమర్శలను మీడియా ముందు ప్రదర్శించారు. అయితే ఇక్కడ తెలుగుదేశం పార్టీకి ఒక లక్ష్యం ఉన్నట్టు కనిపిస్తోంది. జగన్ వైఖరి గురించి సొంత పార్టీ వారి అభిప్రాయం చెప్పించే ప్రయత్నం ఒకటి కాగా.. తద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై జగన్ అనుమానపు చూపులు చూసేలా చేయాలన్నది ప్రణాళికగా కనిపిస్తోంది. ఇలా ఎలా చూసుకున్నా ఇప్పుడు జగన్ కంటే ధర్మాన, బొత్స ఇరకాటంలో పడుతున్నారు. ఒకవేళ జగన్మోహన్ రెడ్డి దీనిని వ్యక్తిగతంగా తీసుకుంటే మాత్రం తమ పొలిటికల్ లైఫ్ క్లోజ్ అవుతుందని భయపడిపోతున్నారు. అనుచరుల వద్ద ఇదే మాటలు చెప్పి వణికిపోతున్నారు.

# పక్కా వ్యూహాలతో తమ్ముళ్లు..

విజయవాడ, ఏప్రిల్ 15,తెలుగుదేశం పార్టీ వైఖరిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఇప్పటివరకు అటాక్ అనేది ఆ పార్టీ స్ట్రాటజీ కాదు. రాజకీయ విమర్శలు వస్తే దానికి ధీటైన కౌంటర్ ఇవ్వడమే ఆ పార్టీ నేతలు చేసే పని. కానీ ఇటీవల పరిణామాలు చూస్తుంటే మాత్రం ముందే టిడిపి మంత్రులు అటాక్ చేయడం చూస్తుంటే మాత్రం ప్రత్యేక వ్యూహం ఉన్నట్టు అర్థమవుతుంది. జగన్ మావిగన్ రాజధాని ప్రతిపాదన తర్వాత రకరకాలుగా సోషల్ మీడియాలో ప్రచారం సాగుతోంది. సరిగ్గా అదే సమయంలో మంత్రి కింజరాపు అచ్చెనాయుడు చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా సెగలు పుట్టించాయి. అయితే ఆయన ఒక్కడే కాదు. ఆ తరువాత మంత్రి పయ్యావుల కేశవ్. అటు తరువాత మంత్రి వంగలపూడి అనిత, చివరకు నిమ్మల రామానాయుడు.. ఇలా అంతా వరుసగా మీడియా ముందుకు వచ్చి సంచలన వ్యాఖ్యలు చేశారు. మునుపెన్నడూ లేని విధంగా టిడిపి మంత్రులు ఈ తరహా అటాక్ చేయడం వైసీపీకి నిద్ర పట్టడం లేదు. సాధారణంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎక్కువగా కౌంటర్ అటాక్ ఉంటుంది. దీనిపైనైనా మూకుమ్మడి దాడి ఆ పార్టీ పుణ్యమే. అది వారికి అలవాటైన విద్య కూడా. కానీ టిడిపి మాత్రం అలాంటి విమర్శలు వచ్చినప్పుడు వాటికి సమాధానం చెప్పడమే. అదేపనిగా దానిని లాగి బయటకు ప్రచారం చేయడం ఉండదు. కానీ ఫస్ట్ టైం టిడిపి మంత్రులు అటాక్ చేయడం ప్రారంభించారు. తండ్రి అధికారం కోసం జగన్మోహన్ రెడ్డి ఎంత ఆరాటపడ్డారు.. ప్రస్తుతం వైసీపీలో ఉన్న నేతలు కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి పై ఏవిధంగా మాట్లాడారు అన్న విషయాలను గుర్తు చేస్తూ అచ్చెనాయుడు చేసిన కామెంట్స్ ఏపీ పొలిటికల్ వర్గాల్లో ప్రకంపనలు రేపాయి. తరువాత అదే స్థాయిలో మాట్లాడారు పయ్యావుల కేశవ్, వంగలపూడి అనిత. చివరకు నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ వంగవీటి మోహన్ రంగా హత్య గురించి ప్రస్తావిస్తూ వైసిపి పై విమర్శలు చేశారు. అయితే ఈ మొత్తం పరిణామాలతో మావిగన్ రాజధాని ప్రతిపాదన హైలెట్ అయింది. దానికి వ్యతిరేక ప్రచారం తోడైంది. వాస్తవానికి మావిగన్ పై వచ్చిన వ్యతిరేకతను.. అనుకూలంగా మార్చుకునేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు మొదలుపెట్టింది. మూడు నెలల పాటు దానికి టార్గెట్ పెట్టుకుంది. అదే పనిగా మావిగన్ ప్రచారం చేస్తే ప్రజల్లో క్రమేపి సానుకూలత వస్తుందని అంచనా వేసింది. కానీ ఈ విషయాన్ని గుర్తించిన టిడిపి మంత్రుల ద్వారా కౌంటర్ ఇచ్చే ప్రయత్నం మొదలు పెట్టింది. అలా ఆ కౌంటర్ పతాక స్థాయికి తీసుకెళ్లింది. మావిగన్ పై సోషల్ మీడియాలో ప్రచారం చేస్తామనుకున్న వైసీపీ ఆశలను గండి కొట్టింది. పక్కా వ్యూహంతోనే టిడిపి మంత్రుల కౌంటర్ అటాక్ అని అర్థమైంది.



# స్పోర్ట్స్ న్యూస్




# అనిల్ రావిపూడి సంక్రాంతి సినిమా

## ముందే డిజిటల్ హక్కులు దక్కించుకున్న జీ5





టాలీవుడ్‌లో వరుస విజయాలతో 'హిట్ మిషన్'గా పేరు తెచ్చుకున్న అనిల్ రావిపూడి మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. 2027 సంక్రాంతి బరిలోకి ఈసారి మల్టీస్టారర్ చిత్రంతో దిగేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సినిమాలో వెంకటేష్, కల్యాణ్ రామ్ కలిసి నటించనుండటం విశేషం. ఈ కాంబినేషన్ పై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. హీరోయిన్ల విషయానికి వస్తే, కృతిశెట్టి ఒక కథానాయికగా ఫిక్స్ కాగా, మరో కీలక పాత్ర కోసం కీర్తి సురేష్ పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. దీంతో ఈ సినిమా కాస్టింగ్ మరింత బలంగా మారుతోంది. ఇంకా షూటింగ్ ప్రారంభం కాకముందే ఈ చిత్రం ఓటీటీ మార్కెట్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జిఇఇ5 ఈ సినిమా డిజిటల్ హక్కులను భారీ ధరకు దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. అనిల్ రావిపూడి గత చిత్రాలకు ఓటీటీలో వచ్చిన ఆదరణ దృష్ట్యా ఈ డీల్ రికార్డు స్థాయిలో జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ పనులు విశాఖపట్నంలో శరవేగంగా కొనసాగుతున్నాయి. ప్రతి సినిమా స్క్రిప్ట్‌ను వైజాగ్‌లోనే పూర్తి చేసే సెంటిమెంట్ ఉన్న అనిల్ రావిపూడి, ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ హాఫ్‌ను లాక్ చేసినట్లు సమాచారం.త్వరలోనే షూటింగ్ ప్రారంభించి, సంక్రాంతి సీజన్‌లో మరోసారి బాక్సాఫీస్ వద్ద సత్తా చాటాలని దర్శకుడు ఎ÷-లాన్ చేస్తున్నాడు. ఫ్యామిలీ ఎంట్టంల్గ÷నర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం, అనిల్ రావిపూడి స్టైల్ కామెడీ, ఎమోషన్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. స్టార్ హీరోల కలయిక, హిట్ డైరెక్టర్ కాంబో, భారీ ఓటీటీ డీల్ అన్నీ కలిసి ఈ సినిమాను ఇప్పటినుంచే మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌గా నిలబెడుతున్నాయి. కాగా, అనీల్ రావిపూడి ఇప్పటి వరకు తెరకెక్కించిన అన్ని చిత్రాలు బాక్సాఫీస్ దగ్గర భారీ విజయం సాధించిన విషయం తెలిసందే.

# జురాసిక్ పార్క్ మూవీని వదులుకున్న శ్రీదేవి




హాలీవుడ్ సినిమాల్లో అవకాశమొస్తే ఎవరైనా వదులుకుంటారా? డబ్బుకు డబ్బు.. కావాల్సినంత ప్రచారం రెండూ ఒకేసారి వచ్చి పడతాయి. అందులోనూ స్టీవెన్ స్పీల్‌బర్గ్ మూవీ అంటే కథేంటో కూడా అడగకుండా ఒప్పుకొంటారు. కానీ, అలనాటి నటి శ్రీదేవి మాత్రం నో చెప్పారట. 1993లో విడుదలైన 'జురాసిక్ పార్క్' బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షాన్ని కురిపించింది. ప్రపంచవ్యాప్తంగా బిలియన్ డాలర్ల వసూళ్లను రాబట్టింది. అలాంటి చిత్రంలో నటించే అవకాశాన్ని శ్రీదేవి కాదనుకున్నారు. అందుకు గల కారణాన్ని ఆమె ఓ సందర్భంలో పంచుకున్నారు. మీరెందుకు 'జురాసిక్ పార్క్' చేయడానికి నిరాకరించారు అని అడగ్గా, 'ఆ రోజుల్లో హాలీవుడ్ సినిమాలంటే ఏలియన్‌లా చేయడమే. కానీ, ఇప్పుడు అదొక గౌరవం. అందుకే ఒప్పుకోలేదు' అని శ్రీదేవి సమాధానం ఇచ్చారు. కేవలం 'జురాసిక్ పార్క్' మాత్రమే కాదు, శ్రీదేవి కెరీర్ టాప్‌లో ఉండగా, వివిధ కారణాల వల్ల చాలా పాత్రలు వదులుకున్నారు. అందులో 'డర్' కూడా ఉంది. 'చాందినీ, లమ్హా తర్వాత డర్‌లో నా పాత్ర చాలా సాధారణంగా ఉంటుందని భావించా. ఒకవేళ షారుఖ్‌ఖాన్ పోషించిన పాత్రలాంటిదైతే చేసేదాన్నేమో.ఆ క్యారెక్టరైజేషన్ నాకు బాగా నచ్చింది. ఇక జుహీచావ్లాకు అలాంటి పాత్ర కొత్తది. ఆమె సరిగ్గా సరిపోయారు' అని శ్రీదేవి చెప్పుకొచ్చారు. 2018, ఫిబ్రవరి 24న శ్రీదేవి కన్నుమూసిన సంగతి తెలిసిందే.

# టాక్సిస్ వాయిదా ర్యూమర్స్‌కు చెక్




'టాక్సిక్' కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా మరోసారి వాయిదా పడనుందని జోరుగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ వార్తలను టీమ్ ఖండించింది. అనుకున్న షెడ్యూల్ ప్రకారం జూన్ 4నే సినిమా విడుదల అవుతుందని స్పష్టంచేసింది. ఈ సినిమాను అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేయడానికి కూడా సిద్ధమైనట్లు తెలిపింది. నిర్మాత నమిత్ మల్హోత్రాతో కలిసి యశ్ ప్రచారం మొదలుపెట్టారు. అమెరికాలో జరుగుతోన్న సినిమాకాన్ కార్యక్రమానికి హాజరుకానున్నారు. 'టాక్సిక్'తో పాటు ఆయన మరో చిత్రం 'రామాయణ' గురించి కూడా ఈ కార్యక్రమంలో మాట్లాడనున్నారు. దీంతో యశ్ టాక్సిక్ వాయిదా వార్తలకు చెక్ పడింది. ఇందులో అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజిబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా అలరించనున్నారు. మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు.

# డ్రాగన్ మూవీలో ఆలియా భట్ ?



జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. ప్రస్తుతానికి 'డ్రాగన్' అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ ఒక కీలక పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. గతంలో రాజమౌళి తెరకెక్కించిన 'ఆర్ఆర్ఆర్ చిత్రంలో తారక్, ఆలియా కలిసి నటించి మెప్పించగా, మరోసారి ఈ జంట వెండితెరపై కనిపించబోతుండటం అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ సినిమాలో ఆలియా భట్ కేవలం గ్లామర్ పాత్రకే పరిమితం కాకుండా, కథను మలుపు తిప్పే ప్రాధాన్యత ఉన్న పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఇప్పటికే కన్నడ నటి రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో కథానాయికగా ఎంపికైనట్లు ప్రచారం జరుగుతుండగా, ఆలియా కూడా చేరితే సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండే అవకాశం ఉంది. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పటికే ఆలియాను సంప్రదించారని, దానికి ఆమె సానుకూలంగా స్పందించారని టాక్ నడుస్తోంది, అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా కోసం ఎన్టీఆర్ ప్రత్యేకంగా 'కలరిపయట్టు' వంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ హై-వోల్టేజ్ యాక్షన్‌కు ఆలియా వంటి టాలెంటెడ్ నటి తోడైతే, ఈ పాన్-ఇండియా చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.



# హై జవానీ తో ఇష్క్ హోనా హై' పస్ట్ లుక్ విడుదల




బాలీవుడ్ నటుడు వరుణ్ ధావన్, మృణాల్ ఠాకూర్ మరియు పూజా హెగ్డే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ బాలీవుడ్ చిత్రం 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' . ఈసినిమా నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే ట్రయాంగిల్ లవ్ స్టోరీ అని తెలుస్తుంది. లెజెండరీ దర్శకుడు డేవిడ్ ధావన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 46వ చిత్రమిది. ఆయన తన కుమారుడు వరుణ్ ధావన్‌తో కలిసి మరోసారి మ్యాజిక్ చేయడానికి సిద్ధమయ్యారు. టిప్స్ ఫిలిమ్స్ అధినేత రమేష్ తౌరానీ, మాక్సిమిలియన్ ఫిలిమ్స్ తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. మే 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

# లెనిన్స్ నుంచి రేపు సాంగ్ విడుదల

అక్కినేని యువ హీరో అఖిల్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లెనిన్' నుంచి ఒక అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలోని సెకండ్ సింగిల్ 'ఎట్టా ఎట్టా' వీడియో సాంగ్‌ను ఏప్రిల్ 16న విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. మ్యూజిక్ సెన్సేషన్ ఎస్.ఎస్. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా.. కిషోర్ అబ్బూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రం జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్‌ప్రైజెస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, వంశీ ఐరటనేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

Edited, Printed, Published and Owned by KASHAPAGA SAHITYA, and Printed at THANMAYEE PRINTERS, D.No. 17-2-539,Shop No.7&8,Saidabad,Hyderabad,Telangana and Published at: H.No. 18-7-731, Gowlipura, Chatrinaka, Hyderabad-500053, Telangana.Editor: KASHAPAGA SAHITYA. "RNI No.TELTEL/2015/64243. Cell:7671859219 E-mail Id: iyyalatelangana@gmail.com